నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం
మార్కాపురం
బాపట్ల
శనివారం 17 జనవరి 2026 పేజీలు 8

జిల్లాలో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. పెద్ద పండుగను ప్రజలు ఉత్సాహంగా జరుపుకున్నారు. భోగి మంటలతో ప్రారంభమై, సంక్రాంతి సంబరాలు, కనుమ వేడుకలతో శోభ వెల్లివిరిసింది. బంధువులు, కొత్త అల్లుళ్లతో తెలుగు లోగిళ్లు కళకళలాడాయి. ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ప్రత్యేకపూజలు, భజనలతో ప్రజలు దేవుడి సేవలో తరించారు. కనుమ సంధర్భంగా శుక్రవారం పలు చోట్ల తెప్పోత్సవాలు కన్నుల పండువగా జరిగాయి. ఒంగోలు గద్దలగుంటలో నిర్వహించిన పార్వేట, రంగారాయుడు చెరువు లో శ్రీ భూనీలా సమేత ప్రసన్న చెన్నకేశవ స్వామి వార్షిక తెప్పోత్సవాం ఘనంగా జరిగింది. ముగిసిన మూడు రోజుల పండుగడపల్లె, పట్నం అనే తేడా లేకుండా ప్రతి ఇంటింటా ఆనందం, వీధివీధినా సందడి, గ్రామగ్రామాన ఉత్సవ వాతావరణంతో ఈసారి మరింత వైభవంగా ముగిసింది. సంక్రాంతి సంబారాల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొని ఆనందోత్సవాలను పంచుకున్నారు.

# ఊరూరా.. సంక్రాంతి

**భోగి నుంచి కనుమ వరకూ ఆనందాల వెల్లువ**

**అంబరాన్నంటిన సంబరాలు.. పల్లెల్లో సందడి**

**రంగువల్లులతో కళకళాడిన లోగిళ్లు**

**గాలి పటాలతో నిండిన నీలాకాశం**

**పండుగ ఉత్సాహంతో ఉర్రూతలూగిన గ్రామాలు**

**పాత సంప్రదాయాలకు కొత్తకళ**

**పల్లె జీవన సౌందర్యాన్ని మళ్లీ గుర్తుచేసిన సంక్రాంతి వేడుకలు**


**గద్దలగుంటలో పార్వేట, నయన మనోహరంగా రంగారాయుడు చెరువులో తెప్పోత్సవం**



సూర్యప్రతినిధి, ఒంగోలు

మూడు రోజుల పాటు కొనసాగిన సంక్రాంతి పండుగ శుక్రవారం కనుమ వేడుకలతో ఘనంగా ముగిసింది. భోగి రోజున ఉదయం నుంచే భోగి మంటలు, పెద్దల ఆశీర్వాదాలు, సంప్రదాయ వంటకాలతో పండుగకు శ్రీకారం చుట్టారు. రైతాంగానికి ఈ పండుగ ఒక ప్రత్యేక ఆనందాన్ని పంచింది. సంక్రాంతి రోజున పల్లెలు కళకళలాడాయి. రంగు రంగుల ముగ్గులతో గ్రామ లోగిళ్లు మెరిసిపోగా, పిల్లలు గాలి పటాలతో ఆకాశాన్ని నింపారు. మహిళలు గొబ్బెమ్మలతో ఇంటింటా పండుగ వాతావరణాన్ని సృష్టించారు. సంప్రదాయ ఆటలు, కోడి పందాలు (చట్టబద్ధంగా నిర్వహించిన చోట్ల), హరిదాసుల కీర్తనలు పల్లెలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కనుమ రోజున రైతు పండుగగా వేడుకలు ఉత్సాహంగా కొనసాగాయి. పశువులకు పూజలు నిర్వహించి, ఎద్దుల అలంకరణలు చేశారు. గ్రామాల్లో బంధువుల కలయిక, విందు భోజనాలు, సంప్రదాయ సంగీత నృత్యాలతో పండుగకు

మిగతా 6లో






## నయన మనోహరం తెప్పోత్సవం

రంగారాయుడు చెరువులో ఘనంగా తెప్పోత్సవం

గద్దలగుంటలో ఘనంగా పార్వేట ఉత్సవం

3లో...



## అంబరాన్నంటేలా సంబరాలు

టంగుటూరు, మేజర్‌న్యూస్: టంగుటూరు మండలంలో గురు, శుక్రవారం జరిగిన సంక్రాంతి, కనుమ వేడుకలను అత్యంత ఉత్సాహం, సంతోషాల మధ్య ఘనంగా జరుపుకోవడంతో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటినాయి. టంగుటూరులో మూడు రోజుల సంక్రాంతి సంబరాలు నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయగా గ్రామ ప్రజలు తిలకించి పరవశించిపోయినారు. కనుమ రోజున ఊర చెరువులో ఉత్సవ విగ్రహాలు తో ఏర్పాటు చేసిన తెప్పోత్సవం కనుల పండుగ జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, బంధువులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు, రాత్రికి పెద్ద మసీదు వద్ద ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు గ్రామ ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. గ్రామంలోని అంబేద్కర్ నగర్ లో ఏర్పాటుచేసిన సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగినవి. ఈ కార్యక్రమంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయగా అంబేద్కర్ నగర్ వాసులు తిలకించి, మంత్ర ముగ్ధులైనారు. మండలంలోని అనంతవరం గ్రామంలో విద్యార్థుల యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన సంక్రాంతి

మిగతా 3లో

## సింగరకొండలో కనులపండువగా తెప్పోత్సవం

**ప్రత్యేక అలంకరణలో ఉభయదేవేరులు, అలరించిన కోలాటం**

**తెప్పోత్సవాన్ని తిలకించేందుకు తరలివచ్చిన భక్తజనం**

అద్దంకి, మేజర్‌న్యూస్: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సింగరకొండలోని భవనాశి చెరువులో శుక్రవారం తెప్పోత్సవం కనుల పండువగా నిర్వహించారు. ముందుగా ప్రసన్నాంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాన్ని ఆలయ మాడవీధుల్లో ప్రదక్షిణ చేశారు. అప్పటికే కొండపైనున్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఉత్సవమూర్తిని వసంత మండపం వద్ద సిద్ధంగా ఉంచారు. లక్ష్మీనరసింహస్వామి ప్రసన్నాంజనేయ స్వామి ఉత్సవమూర్తులను మంగళవాయిద్యాల నడుమ భవనాశిచెరువు వద్దకు తీసుకువచ్చి కూష్మాండ బలిహరణ జరిగింది. వేద పండితులు వంగల హరిశంకరావధాని నేతృత్వంలో అర్చకులు ఎస్ఎస్ఆర్ ఆచార్యులు, కోటా లక్ష్మీనారాయణ. గిరిధర్ కిషోర్, వేలమూరి శ్రీరామ్ మూర్తి, సత్యనారాయణ, లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ప్రధాన పూజారి భాగవతుల నరసింహాచార్యులు పూజలు నిర్వహించారు. అప్పటికే భారీ విద్యుదీకరణతో సిద్ధంగా ఉంచిన ప్రత్యేక వాహనంపై ఉత్సవమూర్తులను ఉంచి ఊరేగింపు నిర్వహించారు. తెప్పోత్సవం తిలకించేందుకు అద్దంకి పట్టణంతో పాటు పరిసర ప్రాంత గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన కోలాట ప్రదర్శన భక్తులను ఎంతగానో అలరించింది. తెప్పోత్సవం అనంతరం అక్కడకు విచ్చేసిన భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు అందించారు. తెప్పోత్సవం సమయంలో చెరువులో రెండు ప్రత్యేక పడవలు, గజ ఈతగాళ్లను ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా డిఎస్పి బి లక్ష్మీనారాయణ నేతృత్వంలో అద్దంకి టౌన్ రూరల్ సిఐలు సుబ్బరాజు, మల్లికార్జునరావు ఆధ్వర్యంలో ఎస్ ఐ లు, సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం సహాయ కమిషనర్ మదమంచి తిమ్మా నాయుడు, పాలకమండలి చైర్మన్ చుండూరు మురళి సుధాకర్ రావు, సభ్యులతో పాటు లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ఈవో మద్దినేని శ్రీనివాసరావు చైర్మన్ గుంజి శ్రీనివాసరావు ఉన్నారు.





సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో భోగిపళ్ళు

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లో వేంచేసి యున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం ఆవరణలో భట్టిప్రోలు..అద్దేపల్లి ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో స్వామివారి కి మరియు 100 మంది పిల్లలకు భోగి పళ్ళు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పిల్లలకు బహుమతులు అందించారు.ఈ వేడుక అంగ రంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాలను ఆర్యవైశ్య మహిళా సంఘం గౌరవాధ్యక్షురాలు తూనుగుంట్ల లక్ష్మిపార్వతి,మహిళా సంఘం అధ్యక్షురాలు తూనుగుంట్ల నాగ సుధారాణి,ఎండూరు సూర్యప్రభ, బొమ్మిశెట్టి శ్రీవాణి, పులికొండ ఆండాళ్లు,అధిక సంఖ్యలో మహిళలు,చిన్నారులు పాల్గొన్నారు.



## పొట్టేళ్ల బలప్రదర్శన పోటీలు

పర్చూరు, మేజర్‌న్యూస్: సంక్రాంతి సంబరాల్లో భాగంగా మండలంలోని అన్నంబొట్లవారి పాలెం గ్రామంలో గొట్టిపాటి హనుమంతరావు మెమోరియల్ ప్రాంగణంలో శుక్రవారం పొట్టేళ్ల బలప్రదర్శన ఉత్కంఠభరితంగా కొనసాగాయి. ఈ పోటీల్లో భాగంగా నిర్వహించిన పొట్టేళ్ల బలప్రదర్శన కార్యక్రమం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. వేలాదిగా తరలివచ్చిన ప్రజల ఈలలు, కేరింతలు, అరుపులతో ప్రాంగణం హోరెత్తింది. గ్రామీణ సంప్రదాయాలకు ప్రతీకగా జరిగిన ఈ పోటీల్లో కాకుమాను గ్రామానికి చెందిన మువ్వా నాగయ్య పొట్టేలు అద్భుత ప్రతిభ కనబర్చి మొదటి బహుమతిగా రూ.10, 000 నగదు,. రెండో బహుమతిగా రూ.7,000ను మార్టూరు గ్రామానికి చెందిన చిన్నపోయిన శ్రీనివాసరావు పొట్టేలు , లక్కవరం గ్రామానికి చెందిన విప్పల వెంకటేశ్వర్లు పొట్టేలు మూడో బహుమతిని రూ.5,000 కైవసం చేసుకున్నాయి . పోటీలు ఉత్కంఠగా సాగుతూ ప్రేక్షకులను కట్టిపడేశాయి. కేరింతల మధ్య పొట్టేలు పందాలు రసవత్తరంగా సాగాయి.



## శ్రీ వీరరాఘవ స్వామివారి నగర ఉత్సవం

చీరాల మేజర్‌న్యూస్: సంక్రాంతి పండుగ సందర్భంగా చీరాల పట్టణంలోని శ్రీ వీర రాఘవ స్వామివారి నగర ఉత్సవ కార్యక్రమం శుక్రవారం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబడింది. ఈ ప్రత్యేక ఉత్సవాన్ని తిలకించేందుకు పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. స్వామివారి దర్శనంతో భక్తులు ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందగా, ఉత్సవ వాతావరణం భక్తితో నిండిపోయింది



## మహిళలకు ముగ్గుల పోటీలు

పర్చూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తిమ్మరాజు పాలెం గ్రామంలో సంక్రాంతి సంబరాలు సందర్భంగా శుక్రవారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీలలో యువత మహిళలు పాల్గొని సంస్కృతి సంప్రదాయం అద్దం పట్టేలాగా ముగ్గులు తీర్చి దిద్దడంలో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు.విజేతలకు నిర్వహకులు బహుమతులు అందజేశారు.

# సంక్రాంతి పోటీలు ఐక్యతకు దోహదం





రేపల్లే, మేజర్‌న్యూస్: సంక్రాంతి సందర్భంగా ముగ్గులు ఆటలు పోటీలు ప్రజలు మధ్య ఐక్యతకు దోహదపడతాయని ఫోకస్ ఐ కేర్ హాస్పిటల్ డైరెక్టర్ కాగిత కిషోర్ అన్నారు. గురువారం అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా),ఎన్టీఆర్ నగర్ అభివృద్ధి కమిటీ మరియు ఎస్ ఎఫ్ ఐ డివైఎఫ్ఐ ప్రజా సంఘాలుగా ముగ్గులు, ఆటలు పోటీలను పట్టణంలో ఎన్టీఆర్ నగర్ పాత జగన్ కాలనీలోని దేవుడు చెట్టు వద్ద ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా డైరెక్టర్ కిషోర్ మాట్లాడుతూ ప్రజలందరూ సంతోషంగా జరుపుకునే సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరు తమ కుటుంబ సభ్యులతో జరుపుకోవడం ఎంతో ఆనందదాయకమని ఇలాంటి సందర్భాలలో మహిళలలో పోటీలు నిర్వహించడం ద్వారా వారిలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయవచ్చు అని తెలిపారు. సిఐటియు బాపట్ల కోశాధికారి సిహెచ్.మణిలాల్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని సంక్రాంతి అంటే కోడిపందాలు పేకాట మధ్య అమ్మకాలు ప్రార్ధన చేస్తున్న తరుణంలో యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా ప్రజా సంఘాలు ఆటలు పోటీలు నిర్వహించడం ప్రజలలో ఐక్యత భావానికి నిదర్శనం అన్నారు.కొత్తగా ఏర్పడిన కాలనీ కావున అభివృధికి ప్రజాప్రతి నిధులు, అధికారులు చొరవ చూపాలని కోరారు.ఈ పోటీలుకి బహుమతులుని ఫోకస్ ఐ కేర్ హాస్పటల్ వారు దండుప్రోలు.పిచ్చయ్య బహుమతులుని స్పాన్సర్ చేశారు. అనంతరం పోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ అభివృద్ధి కమిటీ కన్వీనర్ వి ధనమ్మ,మహిళా సంఘం (ఐద్వా) అధ్యక్షులు ఎస్ కే షకీరా, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కే ఝాన్సీ, నాయకులు కే.నాంచారమ్మ,కే. రవికుమార్, ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ సిహెచ్.ప్రకాష్, కెవి.లక్ష్మణరావు, వై.నవీన్,డి.అగస్టీన్, కే.ఆశీర్వాదం,జే.ధర్మరాజు,భవాని,సుదీప్తి, అహల్య, వీరాంజనేయులు,అమర్త్య, కే.రమేష్ పి.విజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# లింకులు క్లిక్ చేస్తే ఖాతా ఖాళీ

- సైబర్ మోసాలపై గిద్దలూరు సిఐ హెచ్చరిక



గిద్దలూరు, మేజర్‌న్యూస్: వాట్సాప్ గ్రూపుల్లో ఇటీవల నాకు రూ.5 వేలు వచ్చాయి. నమ్మలేకపోయాను. మీరు కూడా ట్రై చేయండి. అంటూ వచ్చే లింకులను క్లిక్ చేయవద్దని గిద్దలూరు పట్టణ సిఐ సురేష్ ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు.ఇలాంటి మెసేజ్‌ల ద్వారా సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేసి బ్యాంక్ ఖాతాల నుంచి డబ్బులు కొల్లగొడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా వచ్చే అనుమానాస్పద లింకు లను ఓపెన్ చేయకుండా ఉండాలని సూచించారు. అలాగే, తెలియని నెంబర్ల నుంచి వచ్చే లింకులను క్లిక్ చేయడం, ఫార్వర్డ్ చేయడం వంటి చర్యల వల్ల మొబైల్ హ్యాక్ అయ్యే ప్రమాదం ఉండటంతో పాటు, ఖాతాల నుంచి డబ్బులు పోయే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి, అనుమానాస్పద లింకులు వస్తే వెంటనే వాటిని డిలీట్ చేసి, అవసరమైతే సైబర్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని సీఐ సూచించారు.



## ఘనంగా సంక్రాంతి వేడుకలు

వెల్లిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని అన్ని గ్రామాల్లో మకర సంక్రాంతి పర్వదినాన్ని వైభవంగా నిర్వహించుకున్నారు ఈ సంక్రాంతికి వివిధప్రాంతాల్లోని బొంబాయి, హైదరాబాదు, మద్రాసు, బెంగళూరు ప్రాంతంలో ఉన్న మండల ప్రజలు ఈ సంక్రాంతికి వేలాదిమంది తరలివచ్చి సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు, గ్రామాల్లో ముగ్గుల పోటీలు క్రికెట్ పోటీలు జరుపుకున్నారు.

# ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని బేస్తవారిపేట గ్రామంలోని శ్రీ పట్టాభి రామస్వామి దేవస్థానం ప్రాంగణంలో ముత్యాల ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని, రంగురంగుల ముత్యాల ముగ్గులతో ఆలయ ప్రాంగణాన్ని కళాత్మకంగా అలంకరించారు. భక్తి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన ఈ ముగ్గులు ఆలయ పరిసరాలను పండుగ వాతావరణంతో నింపాయి. పోటీల్లో విశేష ప్రతిభ కనబర్చిన వారికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రథమ బహుమతి మారేళ్ల స్వాతి, రెండవ బహుమతి పొదిలి నరసమ్మ, మూడవ బహుమతి కొప్పుల లక్ష్మీప్రియ అందుకున్నారు. చిన్నపిల్లలు ఆకర్షణగా ముగ్గుల పోటీలో మాదా మనస్విని, నేహా రిషిక నిలిచారు. విజేతలకు ఆలయ కమిటీ సభ్యులు బహుమతులు అందజేసి హృదయపూర్వకంగా అభినందించారు. ఈ కార్యక్రమం భక్తి, శ్రద్ధలతో పాటు పండుగ ఉత్సాహాన్ని మరింత పెంచిందని గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు వాగిచర్ల యల్లారావు, ధర్మకర్త పసుపుల గోపాకృష్ణ, సన్నిధి గాండ్ల సురేష్ బాబు, విశ్వనాధుని జగదీష్ కుమార్, రత్నకర్ స్వామి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## భీమవరంలో సంక్రాంతి సంబరాలు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: క్షత్రియ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో మండలంలోని భీమవరం గ్రామంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా భోగి పండుగ వాలీబాల్, బాస్కెట్ బాల్ నిర్వహించారు. సంక్రాంతి ముగ్గుల పోటీలు,త్రోబాల్ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో అనిల్ టీం సభ్యులు అద్భుతంగా ఆడి వాలీబాల్, బాస్కెట్ బాల్‌లో విజయం సాధించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకర్ల పూడి వెంకటరామరాజు, లక్కం రాజు శ్రీనివాసరాజు, యు. సుబ్బరాజు, కాకర్లపూడి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మహా సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ, గిద్దలూరు పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ నంద్యాల జిల్లా నంద్యాల–గిద్దలూరు రహదారిలో వెలసిన శ్రీ సర్వ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజ లు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి అభిషేకాలు, ఆకు పూజ, కుంకుమార్చన, ప్రత్యేక హారతులు ఘనంగా నిర్వహించారు. పర్వదిన వేళ ఆలయంలో భక్తుల సందడి నెలకొంది.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రేచర్ల నాగేంద్రుడు, ప్రధానార్చకులు పవన్ కుమార్ శర్మ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపించారు.అనంతరం బిజెపి పట్టణ అధ్యక్షులు ఉదయ్ శంకర్ మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినం ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు నింపాలి. ప్రతి ఒక్కరికీ ఆరోగ్యం, ఐశ్వర్యం, సుభిక్షం కలగాలని స్వయంభు శ్రీ సర్వ లక్ష్మీనరసింహ స్వామిని ప్రార్థించాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విలేఖరులు నరసింహాచారి, రమేష్‌లతో పాటు వందలాది భక్తులు పాల్గొన్నారు.



## కిక్కిరిసిన మటన్ షాపులు

వెల్లిగండ్ల, మేజర్‌న్యూస్: శుక్రవారం కనుమ పండుగ పార్వతిగాన్ని వైభవంగా మండల ప్రజలు నిర్వహించుకున్నారు. మండలంలోని రైతులు తమ ఎద్దులను పశువులను శుభ్రంగా చేసుకుని వాటికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. కనుమ పండుగ సందర్భంగా మండల కేంద్రమైన చికెన్ సుమారు ఒక టన్ను, మటన్‌లు అమ్ముడుపోయినట్లు షాప్ యజమానులు తెలిపారు. కానీ మటన్ ఎనిమిది వందల రూపాయలు ఉన్నది 1000 రూపాయలు, చికెన్ మాత్రం 300 రూపాయలకు అమ్మేశారని తెలిపారు.

# నయన మనోహరం తెప్పోత్సవం

## రంగారాయుడు చెరువులో ఘనంగా తెప్పోత్సవం

## గద్దలగుంటలో ఘనంగా పార్వేట ఉత్సవం

సూర్యప్రతినిధి, ఒంగోలు

ఒంగోలు నగరంలోని ప్రసిద్ధ రంగారాయుడు చెరువులో శుక్రవారం సాయంత్రం భక్తుల నడుమ వైభవంగా తెప్పోత్సవం నిర్వహించారు. చెరువును దీపాలు, పూల అలంకరణలతో సుందరంగా ముస్తాబు చేయగా, జలంపై శ్రీ భూనీలా సమేత ప్రసన్న చెన్నకేశవ స్వామి విహరించిన తెప్ప ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ తెప్పోత్సవం నయం మనోహరంగా జరిగింది. మీరుమిట్లుగొలిపే విద్యుత్ అలంకరణల మధ్య, వివిధ రకాల పుష్పాలతో రూపొందించిన హంసతేరుపై శ్రీ ప్రసన్న చెన్నకేశవ స్వామి, భూదేవి, నీలాదేవిల ఉత్సవ మూర్తులను ఉంచి ఒంగోలు రంగారాయుడు చెరువులో తెప్పోత్సవాన్ని నిర్వహిం చారు. స్థానిక శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఉత్సవ మూర్తులకు నీరాజనాలర్పించి ఉత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. సాంప్రదాయ వాయిద్యాల నడుమ స్వామి వారి విగ్రహాన్ని తెప్పపై ప్రతిష్ఠించి చెరువు మధ్యగా ఊరేగించారు. ఈ దృశ్యం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. తెప్పోత్సవం సందర్భంగా చెరువు పరిసర ప్రాంతాలు భక్తజనంతో కిటకిటలాడాయి. శాంతి భద్రతల దృష్ట్యా పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. నగర ప్రజలకు ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపుతూ రంగారాయుడు చెరువులో జరిగిన తెప్పోత్సవం ఘనంగా ముగిసింది.

గద్దలగుంటలో ఘనంగా పార్వేట ఉత్సవం

నగరంలోని గద్దలగుంట ప్రాంతంలో శుక్రవారం సంప్రదాయ పద్ధతుల్లో పార్వేట ఉత్సవం ఘనంగా నిర్వహించారు. స్వామి వారు పార్వేట వేషధారణలో భక్తులకు దర్శనమిచ్చారు.

ఉత్సవంలో భాగంగా ఆలయం నుంచి ఊరేగింపుగా బయలుదేరిన స్వామి వారి విగ్రహాన్ని గద్దలగుంట పరిసర ప్రాంతాల మధ్యగా తీసుకెళ్లారు. వేదమంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల మధ్య జరిగిన ఈ ఊరేగింపు భక్తులను ఆకట్టుకుంది. పార్వేట ఉత్సవాన్ని తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. స్వామి వారి కృపతో నగరం సుభిక్షంగా ఉండాలని భక్తులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆధ్యాత్మిక వాతావరణంతో ఒంగోలు గద్దలగుంటలో జరిగిన పార్వేట ఉత్సవం భక్తుల హర్షోల్లాసాల మధ్య ముగిసింది.

# భద్రతపై ఎస్సై పాఠాలు.. ప్రాణం తీసిన డ్రైవింగ్

ప్రజలకు రోడ్డు భద్రత పాఠాలు చెప్పాల్సిన పోలీస్ అధికారి నుంచే ఘోర నిర్లక్ష్యం చోటుచేసుకుంది. ఎర్రగొండపాలెం ఎస్సై చౌడయ్య నిద్రమత్తులో కారును అతి వేగంగా నడుపుతూ రెండు బైక్‌లను ఢీకొట్టగా, ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందగా, మరికొందరికి గాయాలయ్యాయి. మరింత దారుణం ఏమిటంటేడఆ కారుకు కనీసం నంబర్ ప్లేట్ కూడా లేకపోవడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. చిలకలూరిపేట మండలం పోతవరం వద్ద చోటుచేసుకున్న ఈ ఘటన జిల్లా వ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతోంది. నిద్ర మత్తులో ఉన్నట్లు స్థానికులు ఆరోపిస్తున్న ఎస్సై చౌడయ్య తన కారుతో ముందుగా ఒక బైక్‌ను, ఆపై మరో బైక్‌ను ఢీకొట్టాడు.

- ఎర్రగొండపాలెం ఎస్సై చౌడయ్య కారు ఢీకొని వ్యక్తి మృతి
- నిద్రమత్తులో రెండు బైక్‌లను ఢీకొట్టిన ఎస్సై వాహనం
- నెంబర్ ప్లేట్ లేకుండానే పోలీస్ అధికారి ప్రయాణం
- రోడ్డు భద్రత బోధించే అధికారికే చట్టాల ఉల్లంఘన







సూర్యప్రతినిధి, ఒంగోలు

సంక్రాంతి వేళ విషాదం నెలకొంది. చిలకలూరిపేట మండలం పోతవరం వద్ద ఎస్సై కారు ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. మరొకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. యర్రగొండపాలెం ఎస్సై చౌడయ్య కారు.. బైక్‌లు ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. మృతుడిని దండా వీరయ్యగా పోలీసులు గుర్తించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఎర్రగొండపాలెం ఎస్సై చౌడయ్య గుంటూరు వైపు వెళ్తున్నారు. ఈ క్రమంలో ఆయన కోటప్పకొండ, చిలకలూరిపేట మీదుగా ప్రయాణం చేస్తున్నారు. అదే మార్గంలో ప్రకాశం జిల్లా ఉప్పుమాగులూరుకి చెందిన దండా వీరయ్య, చిలకలూరిపేట మండలం మద్దిరాలకు చెందిన షేక్ మస్తాన్ వలీలు బైక్‌లపై వెళ్తున్నారు. ఈ క్రమంలో ఎస్సై చౌడయ్య ప్రయాణిస్తున్న కారు.. బైక్‌లను ఢీకొట్టింది. దీంతో బైక్‌పై ఉన్న వీరయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. మరో బైక్‌పై మస్తాన్ వలీకి తీవ్య గాయాలు అయ్యాయి. ఈ ప్రమాదంపై స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు గాయపడ్డవారిని ఆసుపత్రికి తరలించారు. అనంతరం వీరయ్య మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

పోలీసులే చెబుతున్న రోడ్డు భద్రతా నిబంధనలకు ఈ ఘటన పూర్తి విరుద్ధంగా ఉంది. కనీసం వాహనానికి నంబర్ ప్లేట్ లేకుండా ఒక పోలీస్ అధికారి రోడ్డుపై ప్రయాణించడమేంటన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. సాధారణ ప్రజలు ఇలా చేస్తే వెంటనే జరిమానాలు, కేసులు నమోదు చేసే పోలీసులుడఇప్పుడు అదే చట్టాన్ని తమకే వర్తింపజేస్తారా? అనే సందేహాలు వెల్లువెత్తుతున్నాయి. నాలుగు చక్రాల వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, నిద్ర మత్తులో డ్రైవింగ్ చేయవద్దని, రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించే బాధ్యత వహించే ఎస్సైనే ఈ విధంగా వ్యవహరించడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. “చట్టాన్ని కాపాడాల్సిన వారే చట్టాన్ని ఉల్లంఘిస్తే ప్రజలు ఎవరి దగ్గరికి వెళ్లాలి” అన్న ప్రశ్నలు సామాన్యుల నోట వినిపిస్తున్నాయి. ఈ ఘటనపై ఉన్నతాధికారులు స్పందించి, నిష్పక్షపాత విచారణ జరిపి, తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే పోలీస్ వ్యవస్థపై ప్రజల నమ్మకం మరింత దెబ్బతినే ప్రమాదముందని హెచ్చరిస్తున్నారు.

# రోడ్డు ప్రమాదంలో తెదేపా నేత మృతి

## మంత్రి నారాయణ దిగ్భ్రాంతి

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో టీడీపీ నేత మృతి చెందారు. మేదరమెట్ల వద్ద ఈ దుర్ఘటన జరిగింది. కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టిడంతో ప్రమాదంలో నెల్లూరు టీడీపీ నాయకుడు, క్లస్టర్ ఇంఛార్జ్ జాకీర్ తీవ్రంగా గాయపడ్డారు. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికుల సహాయంతో జాకీర్‌ను హుటాహుటిన ఒంగోలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన టీడీపీ నేత చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. దీంతో స్థానిక టీడీపీ విభాగంలో విషాదం నెలకొంది. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కాగా, జాకీర్‌కు ప్రమాదం జరిగిందనే సమాచారం అందుకున్న వెంటనే.. మంత్రి నారాయణ ఒంగోలు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నారు. అనంతరం ప్రమాదం జరిగిన తీరును.. వైద్యులు అందిస్తున్న చికిత్సను అడిగి తెలుసుకున్నారు. అయితే ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన జాకీర్ చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయినట్లు ఆస్పత్రి వైద్యులు వెల్లడించారు. జాకీర్ మృతి పట్ల మంత్రి నారాయణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. టీడీపీ నేత భౌతికకాయాన్ని సందర్శించిన మంత్రి నివాళులు అర్పించారు. జాకీర్ మృతిపై టీడీపీ నేతలు.. కార్యకర్తలు సంతాపం తెలిపారు. జాకీర్ మృతి నెల్లూరులో పార్టీకి నష్టంగా చెబుతున్నారు కార్యకర్తలు.

### రెండు వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురు మృతి

జిల్లాలో జరిగిన రెండు వేర్వేరూ రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. జిల్లాలోని కొరిశపాడు మండలం పిచ్చికలగుడిపాడు జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీ కొన్న ఘటనలో తోట వెంకయ్య( 55), వెంకయ్య తల్లి మహాలక్ష్మమ్మ(75) మృతి చెందింది. అద్దంకి బస్టాండ్ ప్రాంగణంలో ప్రమాదవశాత్తు బస్సు కిందపడి ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగి కోమటి గుంట చెన్న కేశవులు(65) దుర్మరణం చెందారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# గంజాయి స్వాధీనం చేసుకున్న మార్టూరు పోలీసులు

సూర్యప్రతినిధి, బాపట్ల



కారులో అక్రమంగా తరలిస్తున్న 50 కేజీల గంజాయి రవాణా చేస్తున్న నిందితులను బాపట్ల జిల్లా మార్టూరు పోలీసులు చకచక్యంగా అరెస్టు చేసి, సీజ్ చేశారు. బాపట్ల డిఎస్పి జి.రామాంజనేయులు మార్టూరు పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశంలో వెల్లడించారు. అబ్దుల్ అజీజ్ బెంగుళూరుసిటీలో టాక్సీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అతని తమ్ముడు మహమ్మద్ రఫీక్ పేరున సెకండ్ హ్యాండ్‌లో కొనుగోలు చేసిన మారుతి స్విఫ్ట్ డిజైర్ తెలుపు రంగు కారును టాక్సీగా తిప్పుతూ, బెంగుళూరు సిటీలో తనకు పరిచయమైన గుర్తుతెలియని వ్యక్తి ద్వారా అరకు సమీపంలోని ఒడిశా బోర్డర్‌లోని కొండ ప్రాంతంలో గంజాయి విక్రయించే వ్యక్తి ఫోన్ నంబర్ సేకరించి అతనితో పరిచయం ఏర్పరచుకున్నాడు. అనంతరం అతని వద్ద నుండి గంజాయి కొనుగోలు చేసి అక్రమంగా బెంగుళూరు సిటీకి తరలించి అక్కడ వ్యక్తులకు విక్రయిస్తున్నాడు. షేక్ ఫర్జానా బేగం అనే మహిళతో కలిసి ఇరువురు గతంలో బెంగుళూరు నుండి అరకు వెళ్లి గంజాయి కొంత మొత్తంలో తీసుకువచ్చి విక్రయించినట్లు సమాచారం లభించింది. ఈనెల 13 రాత్రి అబ్ధుల్ కారులో బెంగుళూరు నుండి నెల్లూరు వచ్చి అక్కడ ఫర్జానాను బైపాస్ రోడ్డులో కారు ఎక్కించుకొని, వారిద్దరూ అరకు వెళ్లారు. అక్కడ గంజాయి విక్రయించే వ్యక్తిని ఫోన్ ద్వారా సంప్రదించి కలుసుకొని, అతని వద్ద నుండి సుమారు 2 కిలోల చొప్పున ఉన్న 25 గంజాయి ప్యాకెట్లు, మొత్తం 50 కిలోల బరువుగల గంజాయిని రూ.1,15,000/-లకు కొనుగోలు చేశారు. ఈ గంజాయిని కారువెనుక డిక్కీ సీటు కింద ప్రత్యేకంగా తయారు చేయించిన ప్రదేశంలో దాచిపెట్టి, ఎవరికీ అనుమానం రాకుండా భార్యా భర్తలుగా అరకు నుండి బెంగుళూరు వైపు బయలుదేరారు. ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, మార్టూరు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వై. శ్రీనివాసరావుకు అందిన సమాచారం ఆధారంగా, ఆయన సిబ్బందితో కలిసి బొల్లాపల్లి టోల్ ప్లాజా వద్ద వాహన తనిఖీలు నిర్వహించగా, KA 01 AF 2743 నంబరు గల మారుతీ సుజుకి స్విఫ్ట్ డిజైర్ కారులో అక్రమంగా తరలిస్తున్న 50 కిలోల గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. వారిద్దరిని అదుపులోకి తీసుకొని విచారించగా, వారి వద్ద నుండి 50 కిలోల బరువుగల 25 గంజాయి ప్యాకెట్లు, 3 సెల్ ఫోన్లు, రూ.2,700/- నగదు మరియు నేరానికి ఉపయోగించిన కారును మార్టూరు ఇన్స్పెక్టర్ స్వాధీనం చేసుకున్నారు. వారిద్దరిని అరెస్టు చేశారు. అక్రమంగా తరలిస్తున్న గంజాయిని గుర్తించి ముద్దాయిలను అత్యంత చాకచక్యంగా పట్టుకోవడంలో, గంజాయిని స్వాధీనం చేసుకోవడంలో ప్రతిభ కనబరిచిన మార్టూరు ఇన్స్పెక్టర్ వై. శ్రీనివాసరావు, ఎస్సై షేక్ సైదా, ఏఎస్సై మహబూబ్ బాషా, హెచ్‌సీలు కోటేశ్వరరావు, సాయిరాం, కానిస్టేబుళ్లు రమేష్, విజయ్, అనితలను, ఈగల్ టీం సిబ్బందిని బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్, బాపట్ల డీఎస్పీ అభినందించారు.

# అంబరాన్నంటేలా సంబరాలు

**మొదటి పేజీ తరువాయి**

సంబరాలు మూడు రోజుల్లో ఘనంగా జరిగినవి, మండలంలోని వల్లూరు గ్రామంలో వల్లూరమ్మ తల్లి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన తెప్పోత్సవం ఘనంగా జరిగినవి. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ బొజ్జ శ్రీనివాసులు, దేవాలయ కార్యనిర్వాహణాధికారి బి.రమేష్, దేవాలయ సిబ్బంది దామచర్ల సత్యకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. మండలంలోని అన్ని గ్రామాలలో సంక్రాంతి మూడు రోజుల పండుగను కుటుంబ సభ్యుల మధ్య, బంధువులతో ఘనంగా జరుపుకొని ఆనంద సంతోషాల మధ్య పులకించిపోయారు.

# వైభవంగా కరేడులో సంక్రాంతి సంబరాలు




## వైభవంగా తెప్పోత్సవం

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: చిన్నగంజాం మండలం కొత్తపాలెం పంచాయతీ లో వేంచేసి ఉన్న బాల కోటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో తెప్పోత్సవం ఘనంగా నిర్వహించారు. మున్నం వారి పంచాయితీ నుండి అత్యంత సుందరంగా ముస్తాబై, రైల్వే స్టేషన్ సెంటర్, సోపిరాల రైల్వే గేట్ సెంటర్, స్టేట్ బ్యాంక్ సెంటర్, మరియు మార్కెట్ సెంటర్ మీదుగా ఊరేగుతూ, బాల కోటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం వరకు తెప్పోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్నం వారి పాలెం గ్రామ పెద్ద నల్లమోపు జై సింహ రెడ్డి, గ్రామ కాపు మున్నం శంకర్ రెడ్డి, నల్లమోపుభాస్కర్ రెడ్డి, కోకి శ్రీనివాస్ రెడ్డి, అక్కల రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. మొదటి బహుమతి జి.అరుణ, రెండో బహుమతి అనిత, మూడో బహుమతి సుకన్య, నాలుగో బహుమతి ప్రసన్న, ఐదవ బహుమతి ప్రత్యూషకు గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో బహుమతులు ప్రదానం చేశారు సొసైటీ చైర్మన్ వి.సుబ్బయ్య, యాడి క శ్రీకాంత్ రెడ్డి, సోమా ఆంజనేయులు, సోమా ప్రసాద్, జాస్తి గిరి బాబు, మోటమర్రి ప్రసన్న కుమార్, జనసేన నాయకులు కన్నెగంటి వెంకటేశ్వర్లు, తోట కృష్ణ పాల్గొన్నారు.



## ప్రసన్నాంజనేయస్వామి గుడి అభివృద్ధి కోసం విరాళం

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కొత్త పాలెం గ్రామ నివాసి తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు కైపు రామ కోటిరెడ్డి, అతని కుటుంబ సభ్యులు సింగర కొండ శ్రీ ప్రసన్నఆంజనేయ స్వామి దేవస్థానం అభివృద్ధి కోసం రూ.1,11,111.00 చెక్కును ఆలయ చైర్మన్‌కు అందజేశారు. కుటుంబ సభ్యులందరూ పాల్గొన్నారు.

## 18న ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ



కారంచేడు, మేజర్‌న్యూస్: కారం చేడు మండలం పోతినవారిపాలెం లో ఈనెల 18వ తారీఖున తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నట్లు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు క్యాంపు కార్యాలయ వర్గాలు శుక్రవారం తెలిపారు. విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు రానున్నట్లు తెలిపారు. కార్యక్రమాన్ని మండల వ్యాప్తంగా పార్టీ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## వైభవంగా కరేడులో సంక్రాంతి సంబరాలు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని కరేడు గ్రామంలో సంక్రాంతి సంబరాలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలు,సాం స్కృతిక కార్యక్రమాలు ప్రజలలో విశేషంగా ఆకట్టుకు న్నాయి. కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు దంపతులు ముఖ్య అతిథులుగా శుక్రవారం హాజరై ప్ర జలతో కలిసి ఉత్సవాల్లో పాలుపంచుకున్నారు. పండగ సంబరాల్లో భాగంగా కరేడులో ముగ్గుల పోటీల్లో సు మారు 300 మందికి పైగా మహిళలు ఉత్సాహంగా పాల్గొని రంగవల్లులు తీర్చిదిద్దారు. ఎమ్మెల్యే నాగేశ్వర రావు ఆయన సతీమణి సౌజన్య కుమారులు అవినాష్, సందీప్ పాల్గొని ముగ్గులను పరిశీలించి మహిళలను పేరుపేరునా పలకరిస్తూ అభినందించి అందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. భారీ స్థాయిలో ముగ్గుల పోటీలు జరగడంతో కరేడు గ్రామం కళకళలాడింది. కిలోమీటర్ల పొడవునా రంగురం గుల ముగ్గులను చూసేందుకు జనం తరలి వచ్చారు.





**బహుమతులు అందించిన ఎమ్మెల్యే దంపతులు.....**

ముందుగా కరేడు గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే దంపతులకు గ్రామస్తులు ఆత్మీయంగా ఘనస్వాగతం పలికారు. తొలుత స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలవేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే దంపతు లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. ముగ్గు ల పోటీల్లో విజేతలను నిర్ణయించేందుకు వివిధ రంగా ల్లో ఉన్నత స్థాయిలో ఉన్న మహిళలు జడ్జిలుగా వ్యవహరించారు. ముగ్గురు విజేతలను ఎంపిక చేసి ఎమ్మెల్యే దంపతులు చేతుల మీదుగా వారికి బహుమతులు అందించారు. వాక గ్రామానికి చెందిన పొడమేకల సుకన్యకు వాషింగ్ మిషన్,కరేడు గ్రామానికి చెందిన ఆరివేణి సుజాతకు ఫ్రిజ్,పెల్లేటి నీలిమకు టీవీ బహుకరించారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు చీరలు అందజేశారు. రాత్రి తెలుగుదేశం పార్టీ నాయకుడు పొడపాటి సుధాకర్ ఆధ్వర్యంలో పండు ఈవెంట్స్ ఆధ్వర్యంలో నిర్వ హించిన సాంస్కృతిక కార్యక్రమం అదరహో అనిపించింది. డాన్స్ ప్రోగ్రాంలో పాల్గొన్న యువత కేరింతలు, ఈలలతో హుషారెత్తించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు రాచగర్ల సుబ్బారావు,కరేడు గ్రామ పార్టీ అధ్యక్షుడు నేలటూరి ఆదామ్, గ్రామ తెలుగు యువత, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే ఉగ్ర

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని పలు గ్రామాలకు చెందినవారికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను గురువారం శాసనసభ్యులు, ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి భాదితులకు అందజేశారు. కనిగిరి అమరావతి గ్రౌండ్స్ నందు జరిగిన కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరిరమేష్ అధ్వర్యంలో భాదితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన అనంతరం ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతూ ప్రతిఒక్కరు ఆరోగ్యవంతంగా ఉండాలని వైద్యచికిత్సల ఖర్చులు నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆర్థిక సహకారాన్ని అందిస్తున్నట్లు అన్నారు. అదేవిధంగా కనిగిరి నియోజకవర్గ పరిధిలోని అర్హులైన ప్రతిఒక్కరికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మంజూరు చేస్తున్నట్లు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ప్రజాసంక్షేమం రాష్ట్రాభివృద్ధి లక్ష్యంగా



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పరిపాలన అందిస్తున్నట్లు ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, ఉపసర్పంచ్ పాములపాటి నరసయ్య, బత్తుల వెంకటాద్రి, కోనంగి వెంకట కొండయ్య, మహబూబ్ బాషా, నాగభూషణం, యస్.కొండయ్య, పి.శ్రీనివాసులు, నాగూర్, పలువురు బాధితులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలు

దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని మల్లంపేట గ్రామంలో దొనకొండ వైస్ ఎంపీపీ వడ్లమూడి వెంకటేశ్వర్లు మండల టిడిపి నాయకులు వడ్లమూడి వెంకటాద్రి ఆధ్వర్యంలో ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలు జరిగాయి. గ్రామంలోని ప్రజలందరూ ఒక చోట చేరి ఇలా సంక్రాంతి సంబరాలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హరిదాసు కీర్తనలు, గంగిరెద్దుల నర్తనలు, రంగవల్లి సోయగాలు, గొబ్బెమ్మల కోలాటాలు, కొత్త అల్లుళ్ల సందళ్లు, కొంటె మరదళ్ల సరదాలు ప్రతి ఇంట ఎటు చూసిన పండుగ సంబరాలు తెలుగులోగిలల్లో ఎటు చూసిన సంక్రాతి వెలుగులు కనిపిస్తున్నాయి. పట్టణల సంగతి వేలా ఉన్న పల్లెలు మాత్రం పండుగ కళలతో వెలిగిపోతున్నాయి. ఇటువంటి సందర్భంలో గ్రామ ప్రజలందరితో కలిసి సంక్రాతి పండుగ జరుపుకోవటం చాలా ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో మండలంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పోలవరంలో గ్రామోత్సవం

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పోలవరం గ్రామంలో దేవత మూర్తుల విగ్రహాలకు గ్రామ ఉత్సవం నిర్వహించారు. శ్రీ చెన్న మల్లేశ్వర స్వామి శ్రీ వరద గోపాలస్వామి దేవతామూర్తుల ఉత్సవ విగ్రహాలను గ్రామ పురవీధులలో ఊరేగింపు నిర్వహించారు. అర్చక స్వాములు దుర్భాకుల సీతారామశాస్త్రి శ్రీనివాస్ శాస్త్రి వేదమంత్రాలతో గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామంలోని ప్రజలు పూజలు నిర్వహించారు.



## ఎమ్మెల్యే విజయ్ కుమార్, మేయర్ సుజాతలకు ఘన సత్కారం

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పేర్ణమిట్టలో పూర్వ ఠాగూర్ పాఠశాలలో శుక్రవారం జరిగిన దుర్గిరాల సువార్తమ్మ జ్ఞాపకార్థ సుత్తి కూడిక కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్, ఒంగోలు నగరపాలక సంస్థ మేయర్ గంగాడ సుజాత లను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.

## 18న ముప్పవరంలో ఉచిత కంటి వైద్య శిబిరం



పంగులూరు, మేజర్‌న్యూస్: స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆధ్వర్యంలో శంకర్ కంటి హాస్పిటల్ పెద్దకాకాని వారిచే ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు అద్దంకి నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు గరిమిడి జగన్మోహనరావు తెలిపారు. ముప్పవరంలోని సొసైటీ ఆవరణలో ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ వైద్య శిబిరం నందు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి శుక్లాం ఆపరేషన్లు కూడా ఉచితంగా చేయిస్తామని శిబిరం నిర్వాహకులు జాగర్లమూడి వారి పాలెం సొసైటీ అధ్యక్షులు అల్లం లేని బ్రహ్మానంద స్వామి తెలిపారు.

## కోటయ్య అనాథాశ్రమాన్ని సందర్శించిన సినీ ఫైట్ మాస్టర్స్ రామ్-లక్ష్మణ్

చీరాల,మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా చీరాల దండుబాటలోని పోలేరమ్మ గుడి సమీపంలో ఉన్న కోటయ్య అనాథాశ్రమాన్ని కనుమ పండుగ సందర్భంగా ప్రముఖ సినీ ఫైట్ మాస్టర్స్ రామ్--లక్ష్మణ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో నివసిస్తున్న వృద్ధులు, చిన్నారులకు అల్పాహారం అందజేసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా కనుమ పండుగ రోజున ఆశ్రమానికి రావడం ఎంతో ఆనందంగా ఉందని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వృద్ధాప్యంలో ఉన్న వారికి అంకితభావంతో సేవలందిస్తున్న కోటయ్య అనాథాశ్రమ



వ్యవస్థాపకులు శ్యామ్, ఆయన సోదరుడు పునీత్ కుమార్‌లను హృదయపూర్వకంగా అభినందించారు. అలాగే వృద్ధులకు సేవ చేసే ఈ కార్యక్రమంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ నివసిస్తున్న వృద్ధులు ఎంతో సంతోషంగా తమ జీవనాన్ని కొనసాగిస్తున్నారని, “మాకు ఎవరూ లేరు” అనే భావన కలగకుండా ఆశ్రమ నిర్వాహకులు అన్ని అవసరాలను చక్కగా చూసుకుంటున్నారని పేర్కొన్నారు. వృద్ధులకు అవసరమైన ఆహారం, ఆరోగ్యం, వసతి వంటి అన్ని విషయాల్లో కోటయ్య అనాథాశ్రమం బాధ్యతగా వ్యవహరిస్తోందని తెలిపారు. తమ సినీ ప్రయాణం గురించి మాట్లాడుతూ, ఈ సంక్రాంతికి విడుదలైన కొన్ని చిత్రాల్లో మెగాస్టార్ చిరంజీవి, నందమూరి బాలకృష్ణ నటించిన సినిమాలకు పని చేయడం జరిగిందని, ప్రస్తుతం మరో నాలుగు సినిమాల్లో ఫైట్ మాస్టర్స్‌గా పనిచేస్తున్నామని తెలిపారు.

# ఉత్సాహంగా సాగిన పోల్రాదా పోటీలు





నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరిగిన సంక్రాంతి ఎద్దుల పందాలలో విజేతలగా నిలిచిన గిత్తల యజమానులకు స్థానిక ఎమ్మెల్యే బి ఎస్ విజయ్ కుమార్ చేతుల మీదగా బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి అంటేనే రైతుల పండుగని సంక్రాంతిని భవిష్యత్ తరాలకు సజీవంగా అందించడానికి ఇలాంటి గ్రామీణ పోటీలు ఎంతగానో ఉపకరిస్తాయని అన్నారు. కనుమరుగవుతున్న ఒంగోలు గిత్తలను పరిరక్షించడానికి కూడా ఈ పోటీలు దోహదపడతాయి అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తేళ్ల మనోజ్ కుమార్, మద్దిపాడు మండల అధ్యక్షులు ఉప్పుగుండూరు నాగేశ్వరరావు,కాట్రగడ్డ చంద్రబాబు, మద్దిన బంగారు బాబు, తేలగతోటి జాన్సన్, జేవిఆర్ మాస్టర్ , కొంజేటి ధనుష్ , బెల్లం సుదీర్, అయ్యప్ప, వెంకటేష్, గుమ్మడి చిన్న, తదితరులు ఉన్నారు. బిఎంఎడ్లపందేల విజేత పెద్దపూడిలి సంక్రాంతి సంబరాల్లో భాగంగా మండలంలోని ఉప్పుగుండూరు గ్రామంలో కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన పోల్రాదా ఎడ్లపందేలు ఉత్సాహంగా మొత్తం పది జతలు పోటీలో నిలిచాయి. మొదటి బహుమతి రూ.40 వేలను బాపట్ల జిల్లా అమర్తలూరు మండలం పెద్దపూడికి చెందిన అలహరి కృష్ణయాదవ్కు చెందిన ఎడ్లజత గెలుచుకొంది. రెండవ స్థానంలో బాపట్ల జిల్లా వేటపాలెం మండలం పందిళ్లపల్లికి చెందిన పాలపర్తి మూగయ్య ఎడ్లజత గెలుచుకొంది. మూడవ స్థానంలో బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం జజ్జర యలమంద, వెంకట గోపలకృష్ణ ఎడ్లజత, నాల్గవ స్థానంలో బాపట్ల జిల్లా బాపట్ల మండలం కొత్త మద్దిబోయినవారిపాలేనికి చెందిన పిన్నిబోయిన మణీంద్రయాదవ్ జడ్లజత ఐదవ స్థానం నెల్లూరు జిల్లా, ఉలవపాలెం మండలం రాజుపాలేనికి చెందిన బొట్ల బాలకృష్ణయాదవ్ ఎడ్లజత, ఆరోస్థానం నాగులుప్పలపాడు మండలం ఉప్పుగుండూరు గ్రామానికి చెందిన గోగినేని రాజా మెమోరియల్ జ్ఞానసాయి దీపక్కు చెందిన ఎడ్లజత గెలుచుకొంది. విజేతలకు రెండు నుంచి ఆరు బహుమతులు వరసగా రూ.30వేలు, రూ.20వేలు, రూ.15వేలు, రూ.10 వేలు, రూ.వ్వేలు గెలుచుకొన్నాయి. పోటీల నిలిచిన ప్రతి రైతుకు సరస్వతి హైస్కూల్ కరస్పాండెంట్ నార్నే నాగభూషణం జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు కనగాల రామకృష్ణ, యాంకర్ శేఖర్రెడ్డి, బెల్లం రాఘవయ్య, బెల్లం శేషయ్య, తదితరులు పాల్గొన్నారు. అధ్యాంతం ఉత్సాహంగా సాగిన ఈ పోటీలను గ్రామంతో పాటు చుట్టపక్కల గ్రామాలకు చెందిన రైతులు, మహిళలు, యువత ఆసక్తిగా తిలకించారు. అనంతరం గ్రామంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఇక శుక్రవారం కనుమ రోజున నాగులుప్పలపాడు మండల స్థాయిలో సేద్యపు విభాగం ఎడ్లకు పోల్రాదా పోటీలు నిర్వహించారు.



## ఘనంగా శ్రీవేణుగోపాలస్వామి తెప్పోత్సవం

ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఉలవపాడులో వేంచేసియున్న శ్రీ వేణుగోపాల స్వామి తెప్పోత్సవం వైభవంగా జరిగింది. రుక్మిణి, సత్య భామ సామెతమై శ్రీవేణుగోపాల స్వామి వేద మంత్రోచ్చారణల మధ్య మేళ తాళాలతో శుక్రవారం సాయంత్రం కోనేరులో తెప్పపై ఊరేగారు. ఏటేటా కనుమ పండుగనాడు ఈ తెప్పోత్సవం జరగటం ఆనవాయితీ. మండల పరిధిలోని పాల్గొన్న భక్తులకు ఆలయ కార్య నిర్వహణాధికారి వడ్లమూడి రంగరాజు అన్ని సౌకర్యాలు ఏర్పాట్లు చేశారు. భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. రెడ్డి యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో భక్తులకు పులిహోర,దద్దోజనం పంపిణీ చేశారు. కార్యక్ర మంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కోటిరెడ్డి సుదీష్ చంద్రారెడ్డి పాల్గొన్నారు.



## ఎన్‌టిఆర్ కళాపరిషత్ నాటికల పోటీలు

యద్దనపూడి, మేజర్ న్యూస్: యద్దనపూడి మండలం అనంతవరం గ్రామంలో యన్.టీ.ఆర్ కళాపరిషత్ ఆధ్వర్యంలో నాటికల పోటీలు ఘనంగా జరిగాయి. మద్దినేని బ్రహ్మానందం,శకుంతల ప్రాంగణంలో అధ్యక్షులు గుదే పాండురంగారావు ఆధ్వర్యంలో మొదటిరోజు నాటికల పోటీలు ఘనంగా నిర్వహించారు. పంచతంత్రం నాటిక నిర్వహించిన అనంతరం టీ.వీ నటి లక్ష్మి కి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హైకోర్టు న్యాయవాది బొప్పూడి కృష్ణమోహన్, చలనచిత్ర దర్శకులు అనిల్ రావిపూడి హాజరయ్యారు. కార్యక్రమంలో టీ.వీ నటి లక్ష్మి, కందిమల్ల సాంబశివరావు, మురకొండ ఈశ్వర ప్రసాద్, గుదే తారక రామారావు, కొరిటాల వంశీకృష్ణ, మరియు కళాకారులు కళాభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## బెల్లం సత్యం అమ్మకు ఎంపి మాగుంట ఘన నివాళి

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని చింతలపాలెం గ్రామం మాజీ డిసియంఎస్ చైర్మన్ బెల్లం సత్యం అమ్మ, బెల్లం నాయనమ్మ భౌతిక కాయానికి ఒంగోలు పార్లమెంట్ మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బెజవాడ సురేష్ రెడ్డి, రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

# నేడు దర్శిలో మంత్రుల పర్యటన






దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డి, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ పర్యటిస్తారని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. దర్శిలో 4.00 కోట్లతో నూతన డివిజనల్ కార్యాలయానికి శంఖుస్థాపన చేస్తారు. ముండ్లమూరు మండలంలోని ఉల్లగల్లులో రూ. 3.90 కోట్లతో 33/11కేవి విద్యుత్ సబ్ స్టేషన్ కుశంఖుస్థాపన చేస్తారు. కీ.శే. శ్రీ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ప్రారంభోత్సవం చేస్తారు. అనంతరం ఉల్లగల్లు గ్రామంలో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు. పసుపుగల్లు గ్రామంలోని ఎన్టీఆర్ బస్ షెల్టర్ని ప్రారంభిస్తారు. దర్శి నియోజకవర్గంలోని టిడిపి జనసేన, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు, వివిధ హోదాల్లో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ పదవుల్లో ఉన్న టిడిపి నాయకులు, క్లస్టర్లు, యూనిట్,బూత్ ఇంచార్జిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు,టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జయప్రదం చేయలని డాక్టర్ లక్ష్మి కోరారు.

## టీడీపీ సాంస్కృతిక విభాగం స్పోక్స్ పర్సన్‌గా వంశీ



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఉప్పుగుండూరు గ్రామానికి చెందిన బత్తిన వంశీ టీడీపీ సాంస్కృతిక విభాగం స్పోక్ పర్సన్‌గా నియమితులయ్యారు. ఆ మేరకు ఆయన గురు వారం టీడీపీ మండల అధ్యక్షుడు తేళ్ల మనోజ్‌తో కలిసి వెళ్లి ఎమ్మెల్యే బి.ఎన్.విజయ కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదాలు పార్టీ ఆశాలను ప్రజల్లోనికి విస్తృతంగా తీసుకుపోను న్నట్లు తెలిపారు.సుబ్బు నాయుడు, వంశీ, చందు ఉన్నారు.



## కారంచేడు మండల వ్యాప్తంగా అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

కారంచేడు, మేజర్‌న్యూస్: కారంచేడు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కారంచేడు గ్రామంలో సినీ రాజకీయ ప్రముఖుల రాకతో సందడి వాతావరణం నెలకొంది. మండలంలోని అన్ని గ్రామాలలో క్రీడా పోటీలు పలు సాంస్కృతిక కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. గ్రామం నందు నిర్వహించిన ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి లోక్ సభ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి బహుమతులను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్రాంతి రైతులకు , మహిళలకు యువతకు ప్రతి ఒక్కరికి ఇష్టమైన పండగ అన్నారూ .మహిళలు ముగ్గులను బియ్యం పిండితో వేసినట్లయితే ఆపిండిని చీమలు ఆహారం తీసుకొని వెళ్తాయని ఇది ప్రకతి ధర్మమని చెప్పారు. మహిళల్లో ఉండే సుజనాత్మకతముగ్గుల పోటోలు ద్వార బయటకు వస్తుందని ఆమె తెలిపారు. దేశం మొత్తం ఈ పండుగను ఆనందంగా జరుపుకుంటారని చెప్పారు. స్వర్ణ గ్రామంలో స్వర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు లో సినీ ఫైట్ మాస్టర్స్ రామ్ లక్ష్మణ్ పాల్గొని సందడి చేశారు. తెలుగువారి సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ అని అన్నారు.

# గద్దలగుంటలో సంక్రాంతి సంబరాలు







ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని గద్దలగుంట గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన బహుమతి ప్రదానోత్సవ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఒడా చైర్మన్ షేక్ రియాజ్ మాట్లాడుతూ గత 24 సంవత్సరాలుగా ఎంతో వైభవంగా మన సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్న గద్దలగుంట గ్రామాభివృద్ధి కమిటీ నిర్వాహకులను ఆయన అభినందించారు. ఆటపాటలతో పాటుగా చిన్నారులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని, సామాజిక సేవలో యువత ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ ప్రాంత అభివృద్ధికి స్థానిక శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ గారితో సమన్వయం చేసుకుంటూ తన సంపూర్ణ వంతు సహకారం అందిస్తామని ఆయన పేర్కొన్నారు. కమిటీ గౌరవ అధ్యక్షులు డాక్టర్ కొల్లా నాగేశ్వరరావు మాట్లాడుతూ చిన్నతనం నుంచే ఉన్నతమైన విలువలతో కూడిన జీవన ప్రమాణాలను తల్లిదండ్రులు చిన్నారులకు నేర్పినట్లైతే మనం ఆశించిన మెరుగైన సమాజం చూడవచ్చన్నారు. కమిటీ ప్రధాన కార్యదర్శి ఆరిగ శ్రీనివాస్ మాట్లాడుతూ స్థానికుల సహకారంతో గద్దలగుంట పార్క్, మహాప్రస్థానం, ఆరామ క్షేత్రం, మహిళా భవన్ నిర్మించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చిట్టెం ప్రసాద్, సివిఎన్ రీడింగ్ రూమ్ అండ్ క్లబ్ అధ్యక్షులు ఈదుపల్లి గురునాధరావు, ఒంగోలు నగర అభివృద్ధి సంస్థ అధ్యక్షులు కొల్లా మధు, మాజీ కౌన్సిలర్ ఆరిగ శైలజ, శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు, విశ్రాంత మున్సిపల్ కమిషనర్ వేణు, విశ్రాంత పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ ఈదుపల్లి అంకబాబు, ఉమ్మడిశెట్టి శ్రీనివాసరావు, పర్వత రెడ్డి కిషోర్ తదితరులు పాల్గొన్నారు. చివరగా 14 రకాల ఆటల పోటీలో గెలుపొందిన సుమారు వందమ ందికి ఒడా చైర్మన్ బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా చిన్నారుల నృత్య ప్రదర్శనలు సభికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

# పగటిపూట దొంగతనాలు చేస్తున్న అంతర్రాష్ట్ర దొంగ అరెస్టు

- 159 గ్రాముల బంగారం, నగదు స్వాధీనం
- నిందితుడి వివరాలు వెల్లడించిన డిఎస్పీ ఎండి మోయిన్



చీరాల, మేజర్‌న్యూస్: పగటిపూట ఇంటి నేరాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగను చీరాల 1 టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. చీరాల ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని కెపాల్ కాలనీలో జరిగిన పగటిపూట ఇంటి దొంగతనం కేసులో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి స్వల్ప కాలంలోనే ముద్దాయిని పట్టుకొని దొంగిలించిన సొత్తును స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు వివరాలను చీరాల డీఎస్పీ ఎండి. మోయిన్ మీడియాకు వెల్లడించారు. నిందితుడు రంగనాధం కిరణ్ (32), గూడూరు పట్టణం, నెల్లూరు జిల్లా నివాసి కాగా, ఇతనిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుమారు 65 దొంగతన కేసులు నమోదై ఉన్నట్లు తెలిపారు. పగలు సమయంలో ఇళ్లకు తాళాలు వేసి ఉన్న సమయంలో చోరీలు చేయడంలో ఇతడు నిపుణుడని చెప్పారు. ఈ కేసులో ఫిర్యాదిదారు పుట్ట ఫణి రాజా, భర్త కోటి రెడ్డి, కెపాల్ కాలనీ, దేశాయిపేట పంచాయతీ, వేటపాలెం మండలం నివాసి. ఫిర్యాదిదారు ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లిన సమయంలో తాళం, లాకర్ పగలగొట్టి సుమారు రూ.2.30 లక్షల విలువైన 15 సవర్ల బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయని పోలీసులు తెలిపారు. దర్యాప్తు చేపట్టిన ప్రత్యేక బృందం నిందితుడిని అరెస్ట్ చేసి చీరాల, సిద్ధవటం, రేపల్లె, గిద్దలూరు కేసులకు సంబంధించిన మొత్తం 159 గ్రాముల బంగారం (ప్రస్తుత మార్కెట్ విలువ రూ.20,67,000/-)తో పాటు రూ.20,000 నగదును స్వాధీనం చేసుకున్నట్లు డి.ఎస్.పి మీడియా కు వెల్లడించారు..స్వల్ప కాలంలోనే ముద్దాయిని అరెస్ట్ చేసి దొంగిలించిన సొత్తును రికవరీ చేసిన చీరాల డీఎస్పీ ఎండి. మోయిన్, చీరాల వన్ టౌన్ సీఐ ఎస్. సుబ్బారావు, ఎస్సై జి. రాజ్యలక్ష్మి, చీరాల వన్ టౌన్ పోలీస్ సిబ్బంది మరియు చీరాల సబ్ డివిజన్ ఐడి పార్టీ సిబ్బందిని బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

## రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని ఒకరి మృతి



ముండ్లమూరు, మేజర్ న్యూస్: దర్శి అద్దంకి రోడ్డులో రెడ్డి నగర్ గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒక యువకుడు మృతి చెందాడు, మరో యువకునికి తీవ్ర గాయాలయ్యాయి. పల్నాడు జిల్లా, నూజెండ్ల మండలం ముప్పరాజువారిపాలెం గ్రామానికి చెందిన ఎంబీబీఎస్ హైదరాబాదులో చదువుతున్న ఉప్పుటూరి ప్రసన్నకుమార్ సంఘటనా స్థలంలోనే అక్కడికక్కడే మృతి చెందాడు. ఎంబిబిఎస్ విద్యార్థి ఉప్పుటూరి ప్రసన్నకుమార్ ముప్పరాజువారిపాలెం నుండి అమ్మమ్మగారి ఊరైన కెల్లంపల్లి గ్రామానికి పండుగకు వచ్చి స్నేహితుడు ఊరైన పులిపాడు గ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళుతున్నాడు. దర్శి మండలం చౌటపాలెం గ్రామానికి చెందిన ఏసుబాబు దర్శి నుండి అద్దంకి ద్విచక్ర వాహనంపై వస్తు ఎదురుగా రెండు వాహనాలు ఢీకొన్నాయి. ఈ సంఘటనలో ఎంబిబిఎస్ విద్యార్థి ఉప్పుటూరి ప్రసన్నకుమార్ అక్కడికక్కడే మరణిం చాడు. తీవ్ర గాయాలైన ఏసుబాబును ముండ్లమూరు 108 ఈఎంటి బాలకృష్ణ, పైలెట్ దార కోటయ్య ప్రథమ చికిత్స చేసి దర్శి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రభుత్వ ఆస్పత్రి వైద్యాధికారులు ఏసుబాబుకు చికిత్సలు నిర్వహించి మెరుగైన చికిత్స కొరకు ఒంగోలు రిమ్స్ కు తరలించారు. కొడుకు మృతితో తల్లిదండ్రులు ఉప్పుటూరి మోహన్ రావు తల్లి నాగసుబ్బులు సంఘటనా స్థలంలో బోరున విలపిస్తున్నారు. చేతికి అంది వచ్చిన కొడుకు మరణించడంతో తల్లిదండ్రులు, బంధువులు రో ధనలు చూపరులను కన్నీటి పర్యంతం చేశాయి.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పంగులూరు, మేజర్‌న్యూస్: పూర్వ విద్యార్థులు ఒకరినొకరు పలకరించుకొని గత జ్ఞాపకాలను నెమరు వేసుకొనే ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయడం అభినందనీయమని బూదవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పూసల రఘురామయ్య అన్నారు. మండలంలోని బూదవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు శుక్రవారం పాఠశాలలో "గెట్ టు గెదరుకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రఘురామయ్య మాట్లాడుతూ, పూర్వ విద్యార్థులు ఒకరినొకరు కలుసుకోవడం, యోగక్షేమాలు తెలుసుకోవడం మంచిదని, పాఠశాల అభివృద్ధికి ఈ విద్యార్థులంతా కృషి చేయాలని కోరారు. గతంలో ఇక్కడ ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేసిన ఇమ్మడిశెట్టి అనిత మాట్లాడుతూ, గెట్ టుగెదర్ కార్యక్రమం ద్వారా పూర్వ విద్యార్థుల్లో ఐక్యత, అనుబంధం, స్నేహం, బాంధవ్యాలు ఏర్పడతాయని, వీటి ద్వారా సమాజానికి మంచి సందేశం వెళుతుందని అన్నారు. ఈ సందర్భంగా . పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని నిర్ణయిశీచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థులు చిలుకూరి అశోక్, కే. శ్రీనివా సరావు, కే. అనిల్, జి .సురేష్, ఏ. అనిత, కే. భవాని, సిహెచ్ పద్మ, ఈ. రామాంజమ్మ, కే. సుభాషిని, ఎన్ .సునీత, తదితరులు పాల్గొన్నా రు. ఈ కార్యక్రమానికి కే .అనిల్ సంధానకర్తగా వ్యవహరించారు.

## ప్రజారోగ్యానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత: టిడిపి నాయకులు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ప్రతిఒక్కరు ఆరోగ్యవంతంగా ఉండాలని ప్రజారోగ్యానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నట్లు పలువురు టిడిపి నాయకులు అన్నారు. శుక్రవారం మండలంలోని నల్లమడుగుల గ్రామానికి చెందిన పిడతల తిరపతయ్య కుమారుడు వెంకటేశ్వర్లుకు ఇటీవల శస్త్రచికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరు చేసిన సుమారు 1,49,000 రూపాయల చెక్కును గ్రామటిడిపి అధ్యక్షుడు గుర్రంవెంకటేశ్వర్లు సూచనల మేరకు టిడిపి నాయకులు భాదితునికి అందజేశారు. ఈకార్యక్రమంలో డాక్టర్ షేక్ అక్బర్, గుర్రంనాగేశ్వం రావు, సూరిపోగు కొండయ్య, షేక్ టైలర్ ఖాజావలి, గుర్రం రమణయ్య, చింతగుంట్ల మాల్యాద్రి, వై.రామయ్య, జి.వీరబ్రహ్మం, గుర్రంప్రసాద్, స్థానికులు పాల్గొన్నారు.





## ఐక్యతకు ప్రతీక సంక్రాంతి

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: సంక్రాంతి అంటే సంస్కృతి సాంప్రదాయాలకు ప్రజల ఐక్యతకు నిదర్శనమని దర్శి సీఐ వై రామారావు అన్నారు. ముండ్లమూరులో నా ఊరు నా ఇల్లు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. గత మూడు రోజుల నుంచి గ్రామంలో ముగ్గుల పోటీలు ఆటల పోటీలు ట్రాక్టర్ రివర్స్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రామారావ్ మాట్లాడుతూ ఇంటికి దీపం ఇల్లాలే అని తమ బిడ్డలను ఉన్నత విద్యావంతులుగా చేసి చేయాలని ఆయన కోరారు. ఎస్సైగా ఎంపికైన అనూష మాట్లాడుతూ ప్రజలందరూ ఒకచోట చేరి ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా ఆనందదాయకమన్నారు అదేవిధంగా సైబర్ నేరాలు పట్ల అవగాహన కలిగి ఉండాలని ఆమె కోరారు సినీ హీరో హర్ష మాట్లాడుతూ ప్రజలందరూ ఒక చోట చేరి ఐక్యతగా సంక్రాంతి సంబరాలు నిర్వహించుకోవడం స్ఫూర్తిదాయకం అన్నారు అనంతరం ఎస్. ఐ గా ఎంపికైన అనూషను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నా ఊరు నా ఇల్లు నిర్వాహకులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.



## దేవాలయ కళ్యాణ మండపానికి 18 లక్షలు విరాళం

పంగులూరు, మేజర్‌న్యూస్ : మండలంలోని రేణింగవరం గ్రామంలోనీ మూలస్థానేశ్వర స్వామి దేవాలయ కళ్యాణమండపం నిర్మాణానికి గ్రామానికి చెందిన కుమ్మిత శివ కోటిరెడ్డి 18 లక్షలు భారీ విరాళము ప్రకటించారు. శుక్రవారం నాయకులు బో రెడ్డి ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో అద్దంకి గ్రూపు దేవాలయాల ఈవో పి సైలేంద్ర కుమార్ కు 18 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆధ్వర్యంలో కళ్యాణ మండపానికి 72 లక్షలు మంజూరు చేయగా, గ్రామస్తుల విరాళం 18 లక్షల రూపాయలను కుమ్మిత శివ కోటిరెడ్డి ఒక్కడే అందించడంతో గ్రామస్తులు అభినందన తెలుపుతున్నారు. మొత్తం 90 లక్షల రూపాయల వ్యయంతో కళ్యాణ మండపాన్ని సుందరంగా నిర్మించనున్నట్లు బో రెడ్డి ఓబుల్ రెడ్డి తెలిపారు. అబశ్రీశ్రీ దీనికి సహకరించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్ కి, కుమ్మిత శివ కోటిరెడ్డి , వారి కుటుంబ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఊరూరా.. సంక్రాంతి





**మొదటి పేజీ తరువాయి** శుభ ముగింపు పలికారు. నగరాలకే పరిమితమైన జీవితాల నుంచి ప్రజలు పల్లెలకు చేరుకోవడంతో గ్రామీణ సంస్కృతి మరోసారి వెలుగులోకి వచ్చింది. కుటుంబ బంధాలు బలపడగా, సంప్రదాయాల విలువను యువతకు తెలియజేసిన పండుగగా ఈ సంక్రాంతి నిలిచింది. శుక్రవారం ఒంగోలు గద్దలగుంటలో నిర్వహించిన పార్వేట, రంగారాయుడు చెరువులో శ్రీ భూనీలా సమేత ప్రసన్న చెన్నకేశవ స్వామి వార్షిక తెప్పోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగినది.

### పల్లె లోగిళ్లలో రంగుల పండుగ

ప్రతి ఇంటి ముందూ అందమైన రంగువల్లులు ఆకట్టుకున్నాయి. పూలు, పంటలు, సూర్యుడు, గోదుమ చెక్కర్లు, కోడి బొమ్మలుడ సంప్రదాయ శైలిలో వేసిన రంగువల్లులు పల్లె సంస్కృతిని చాటిచెప్పాయి. మహిళలు ఉదయం తెల్లవారుజామునే లేచి, ఇంటింటా రంగులతో లోగిళ్లను ముస్తాబు చేశారు. పిల్లలతో కలిసి రంగులు చల్లి వేసిన వర్ణవల్లులు పండుగ శోభను మరింత పెంచాయి.

### గాలి పటాలతో నిండిన ఆకాశం

సంక్రాంతి అంటేనే గాలి పటాలు. పల్లెల్లో చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ గాలి పటాలు ఎగురవేశారు. నీలాకాశంలో రంగురంగుల పటాలు తేలుతూడపల్లె సందడికి మరింత ఊపునిచ్చాయి. చేతితో చేసిన పటాలు, కాగితపు పటాలు, పెద్ద పటాలు, చిన్న పటాలుడ పిల్లల ఆనందానికి హద్దుల్లేకుండా చేశాయి. "పటాల పందెం"లో గెలవాలనే ఉత్సాహం పిల్లల్లో ప్రత్యేకంగా కనిపించింది.

### పల్లె వంటకాల పరిమళం

అరిసెలు, సక్కినాలు, గారెలు, పొంగలి, ముంతమేస్తున్న పాయసండ పల్లెల్లో ప్రతి ఇంట్లో వంటకాల ఘుమఘుమలు వెదజల్లాయి. సంప్రదాయ రుచులతో తయారైన వంటకాలు అతిథులను ఆహ్వానించాయి. బంధువులు, స్నేహితులు ఒకరి ఇళ్లకు ఒకరు వెళ్లి పండుగ శుభాకాంక్షలు చెప్పుకుంటూ భోజనాలు పంచుకోవడం పల్లె జీవనానికే ప్రత్యేకత.

### పిల్లల ఆనందమే పండుగ అసలైన రంగు

పిల్లల చేతుల్లో గాలి పటాలు, నోళ్లలో నవ్వులు, ఆటల్లో మునిగిపోయిన ఆనందండ సంక్రాంతి పండుగ అసలైన రూపం అదే. పల్లెల్లో ఆటపాటలు, చిన్నపాటి పోటీలు, సంప్రదాయ ఆటలు పిల్లల సందడితో నిండిపోయాయి.

### పల్లె జీవనానికి మళ్లీ ప్రాణం

సంక్రాంతి పండుగ పల్లె జీవనానికి మళ్లీ ప్రాణం పోసింది. ఆధునిక జీవనశైలిలో మరిచిపోయిన సంప్రదాయాలు ఈ పండుగతో తిరిగి వెలుగులోకి వచ్చాయి. రంగువల్లులు, గాలి పటాలు, పల్లె ఆటలుడ ఇవన్నీ కలిసి సంక్రాంతిని గ్రామీణ సంస్కృతి పండుగగా నిలిపాయి. సంక్రాంతి వేడుకల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని ప్రజలతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొని రైతులను, పేదలను పలకరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ప్రజలతో చర్చించి, పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలతో నాయకుల అనుబంధం మరింత బలపడినట్లు కనిపించింది. మూడు రోజుల పాటు సాగిన సంక్రాంతి సంబరాలు పల్లెల్లో ఆనందాన్ని నింపి, రైతు జీవితానికి గౌరవం చాటుతూ ముగిశాయి. సంప్రదాయం, సంస్కృతి, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలిచిన ఈ పండుగడ వచ్చే ఏడాదికీ ఇలాంటి సంబరాలు కొనసాగాలన్న ఆశతో ప్రజలు వీడ్కోలు పలికారు.

# విజెబి మ్యూజిక్, ఆర్ట్స్ ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్




పామూరు, మేజర్‌న్యూస్: ఈ కాలంలో వ్యాపారం అంటే లాభం మాత్రమే కాదు సమాజంతో అనుసంధానం కూడా కావాలన్న భావనకు నిదర్శనంగా నిలుస్తున్నారు విజెబి అధినేత గౌతమ్. మండలంలోని వగ్గంపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు మాజీ ఉపసర్పంచ్ చావా సుబ్బారావు మేనల్లుడు విజెబి మ్యూజిక్, విజెబి ఆర్ట్స్ యూట్యూబ్ ఛానల్స్ అధినేత గౌతమ్ ఏనుగంటి ఒక బలమైన బ్రాండ్‌గా తీర్చిదిద్ది వ్యాపార బలాన్ని గ్రామీణ యువత కోసం వినియోగించి ప్రశంసలు అందుకుంటున్నారు. నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని విజెబి బ్యానర్‌పై నిర్వహించిన మెగా క్రికెట్ టోర్నమెంట్ గౌతమ్ వ్యాపార ఆలోచనకు స్పష్టమైన ప్రతిబింబంగా నిలిచింది. వ్యాపారం ద్వారా వచ్చిన ఆదాయాన్ని తిరిగి సమాజానికి అందించాలన్న లక్ష్యంతో సొంత నిధులతోనే ఎనిమిది రోజుల పాటు ఈ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఈ క్రీడా పోటీల్లో 40 గ్రామాలకు చెందిన 40 యువజన జట్లు పాల్గొనడం ద్వారా విజెబి బ్రాండ్‌కు గ్రామీణ స్థాయిలో విస్తృత గుర్తింపు లభించింది. క్రీడాకారులకు అవసరమైన మౌలిక వసతులు సమయపాలనతో కూడిన నిర్వహణ అలాగే ప్రతి రోజు నాణ్యమైన భోజన ఏర్పాట్లు చేయడం ద్వారా గౌతమ్ ఏనుగంటి వ్యాపారంలో ఉన్న క్రమశిక్షణ ఆలోచనాత్మకత స్పష్టంగా కనిపించిందని గ్రామస్తులు చెబుతున్నారు. గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేయడం మాత్రమే కాకుండా యువతను క్రీడల వైపు ప్రోత్సహించే సందేశాన్ని గౌతమ్ ఇచ్చారు. వ్యాపారాన్ని కేవలం వ్యక్తిగత లాభానికి పరిమితం చేయకుండా బ్రాండ్ విలువ సామాజిక బాధ్యత అనే రెండు స్తంభాలపై నిలబెట్టిన గౌతమ్ విధానం గ్రామీణ యువ పారిశ్రామికవేత్తలకు ఆదర్శంగా నిలుస్తోందని అభిప్రాయం వ్యక్తమవుతోంది. గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు యారవ శ్రీనివాసులు, బొల్లా నరసింహారావు, బైరెడ్డి జయరామిరెడ్డి, చావా సుబ్బారావు, ఉప్పుగండ్ల రమేష్, పాములపాటి వెంకటేశ్వర్లు, గౌతమ్ ఏనుగంటి, చావా రాజేంద్ర, చల్లా కిషోర్, గుమ్మలంపాటి ప్రసాద్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో అరిసెలు, పిండి వంటలు పంపిణీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: మారెళ్ళ వెంకటేశ్వర్లు కాశీరత్తమ్మ సేవా ట్రస్ట్ తరఫున ఒంగోలు బలరాం కాలనీలోని ఉషోదయ వృద్ధుల ఆశ్రమం నందు వృద్ధులకు పిండి వంటలను (అరిసెలు, చక్రాలు, చెక్కలు) ఇండియన్ నేవీ ఆఫీసర్ గోరంట్ల రాంబాబు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ఆధారం లేని వృద్ధులకు సంక్రాంతి పండగ ఆనందంగా జరుపుకోవాలని వారి కళ్ళల్లో ఆనందం చూడాలని నిరంతరం పేదవారికి అవసరాలు తీర్చే దిశగా వారి ట్రస్టు పనిచేస్తుందని తెలిపారు. ట్రస్ట్ నిర్వాహకులు మారెళ్ళ వివేకానంద సుబ్బారావులు ప్రతి సంవత్సరం సంక్రాంతి వృద్ధులకు పిండి వంటలు అందించి మానవత్వం చాటారని తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో గడ్డం నాగేశ్వరరావు, సమత, మారెళ్ళ అశోక్, మౌనిక, కావ్య, రాధిత తదితరులు పాల్గొన్నారు.



# ఉల్లాసంగా ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలు

**సూర్యప్రతినిధి, మార్కాపురం**

సంక్రాంతి పండుగ సందర్భంగా డాక్టర్ కందుల గౌతమ్ నాగిరెడ్డి ఇంద్రప్రస్థ గృహమునందు కుటుంబ సభ్యులు, స్నేహితులు, సిబ్బంది కలిసి ఆనందంగా పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. ముగ్గుల పోటీలు, టగ్ అఫ్ వార్, లెమన్ అండ్ స్పూన్ రేస్, మ్యూజికల్ చైర్స్, ఇతర ఆటల పోటీలు నిర్వహించారు. ఆటలపాటలతో, డాన్సులతో అందరూ సందడి చేశారు. పోటీల్లో పాల్గొన్న అందరికీ బహుమతులు అందజేశారు. సంక్రాంతి సందర్భంగా డాక్టర్ గౌతమ్ రెడ్డి, వారి ధర్మపత్ని శిల్ప రెడ్డి పోటీల్లో గెలిచిన వారికి, హాస్పిటల్ సిబ్బందికి అందరికీ పట్టు చీరలు, పట్టు వస్త్రాలు బహుకరించారు. ఈ నెల 15, 16 తేదీలు రెండు రోజులు సీనియర్ డాక్టర్లు, స్నేహితులు, బంధువులు, యువ డాక్టర్లు, హాస్పిటల్ సిబ్బంది ఉల్లాసంగా గడిపారు.


# శ్రీశైల క్షేత్రంలో పుల్లలచెరువు కోలాట బృందం



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీశైల మల్లికార్జున స్వామి, భ్రమరాంబ దేవి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా మార్కాపురం జిల్లా,పుల్లలచెరువు గ్రామానికి చెందిన గ్రామస్తులు తమ భక్తిని చాటుకున్నారు. గ్రామానికి చెందిన రాధాకృష్ణ కోలాటం బృందం శ్రీశైల మాడవీధులలో చేసిన ప్రదర్శనలు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి. శ్రీశైలం దేవస్థానం ఈవో శ్రీనివాసరావు ప్రత్యేక అనుమతితో, పుల్లలచెరువు గ్రామ మహిళలు సంప్రదాయ కట్టుబాట్లతో కోలాట ప్రదర్శనలు నిర్వహించారు. లయబద్ధమైన అడుగులు నృత్య ప్రదర్శనలతో మాడవీధులన్నీ ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. గోపవరపు వెంకట గురునాథం, ఈర్ల కోటయ్యల పర్యవేక్షణలో, కోలాట సమితి సభ్యురాలు భూలక్ష్మి ఆధ్వర్యంలో ఈ ప్రదర్శనలు కన్నుల పండువగా సాగాయి.

**దాతృత్వానికి గౌరవం – ఉప్పల హనుమంతు దంపతులకు సన్మానం**

ఈ కోలాట బృందానికి అవసరమైన ఆర్థిక, ప్రోత్సాహక సహకారాలను ఉప్పల హనుమంతు వారి దంపతులు అందించారు. కళలను ఆదరించడంలో వారి చొరవను అభినందిస్తూ, రాధాకృష్ణ కోలాట సమితి సభ్యులు శ్రీశైల క్షేత్రంలోనే వారిని ఘనంగా సన్మానించారు.



# అభయాంజనేయ స్వామికి ఆభరణాల బహుకరణ

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: నేడు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకు ని దాతల సహకారంతో భట్టిప్రోలు బస్టాండ్ సెంటర్ లో నున్న అభయాంజనేయ స్వామివారికి ఇటీవ సమకూరిన ఇత్తడి అభయహస్తం-కిరీటం-కర్ణ పత్రాలు-వక్షస్థల కవచం-హస్తగధ-లోహపు తోక లను ఆలయ పూజారులు..దాతల బృందం సమక్షంలో స్వామివారికి అలంకరించారు.ఈ ఆభరణాలే కాక..ఇదే దాతల బృందం..విశ్రాంత ఉపాధ్యాయుడు గొడవర్తి మల్లికార్జున రావు సారధ్యంలో ఈ ఆలయానికి రూ 50 వేల విలువ గలిగిన 4:30 ఇనుప గేటు గత ఏడాది సమకూర్చటం విశేషం..ఈ వసతులు, వనరులు ఏర్పాటు చేసిన బృందంలో దాసరి



ఉదయభాస్కరరావు,పడమట రమాకుమారి,ఒకేషనల్ కోర్స్ ఉపాధ్యాయుడు రామారావు-పులి కార్తీక్ తదితరులు ఉన్నారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని దాతలను..ఆలయ అర్చకులు దావణం సత్యనారాయణ చార్యులు-కెవి హెూమియో క్లినిక్ వైద్యులు కే శివరామకృష్ణ-ఆలయ ట్రస్ట్ మెంబర్ మోర్ల ప్రసాద్ తదితరులు ఘనంగా ఆలయ ప్రాంగణంలో సత్కరించారు.



# ఘనంగా సంక్రాంతి వేడుకలు


సి.యస్.పురం, మేజర్‌న్యూస్: తెలుగుప్రజల సంప్రదాయ సంస్కృతిని తెలియజేసే సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండలంలోని గ్రామాల్లో ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రజలు ఇళ్లముందు రంగురంగుల ముగ్గులతో అలంకరణచేసి నూతన వస్త్రాలు ధరించి గ్రామాల్లోని దేవస్థానంల వద్ద పూజలు చేసి అత్యంత వైభవంగా ఘనంగా జరుపుకున్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం నందు శ్రీదేవి భూదేవి శ్రీమహావిష్ణువు సమేత నారాయణస్వామిని ప్రత్యేకంగా అలంకరించిన రథంపై గ్రామోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని పలుగ్రామాల్లో దేవతామూర్తుల గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని శీలంవారిపల్లె కోదండరాన స్వామి దేవస్థానం నందు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్ మీద సీతారామలక్ష్మణస్వామిలను ప్రతిష్ఠించి మేళతాళాలు బాణసంచా పేలుళ్ళ మధ్య డిజెశబ్దాల హెూరుతో గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు.

# కాలువలో పడి యువకుడి దుర్మరణం



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఇసుక త్రిపురవరం గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ప్రమాదవశాత్తు సాగర్ కాలువలో పడి ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. స్థానిక ఎస్ఐ ఎల్.సంపత్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఇసుకత్రిపురవరం గ్రామానికి చెందిన మారాసు బలరామ్ (21) అనే యువకుడు గురువారం మధ్యాహ్నం గ్రామ సమీపంలోని నాగార్జున సాగర్ కాలువ వద్దకు బహిర్భూమికి వెళ్లాడు.అనంతరం కాలువ నీటితో శుభ్రం చేసుకుంటున్న క్రమంలో ప్రమాదవశాత్తు కాలు జారి నీటిలో పడిపోయాడు. ప్రవాహం ఉధృతంగా ఉండటంతో బలరామ్ నీటిలో మునిగిపోయాడు. గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ ఫలితం లేకపోవడంతో శుక్రవారం ఉద యం గ్రామ సమీపంలోని కాలువ లోనే బల రామ్ మృతదేహం బయటపడింది. చేతికి వచ్చిన కొడుకు మృతి చెందడంతో తండ్రి వెంక టేశ్వర్లు, కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీర వుతున్నారు. మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ సంపత్ కుమార్ తెలిపారు.


# గరుడ వాహనంపై తిరుమలనాథ స్వామి గ్రామోత్సవం



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మార్కాపురం జిల్లా బెస్తవారిపేట మండలం నల్లమల అటవీ ప్రాంతంలోని తిరుమల స్వామి బ్రహ్మోత్సవాలు మూడవరోజు ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో మూడవ రోజు సాయంత్రం స్వామి వారిని గరుడ వాహనంపై గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారీగా భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. గరుడ వాహనం తర్వాత స్వామిని పూలరథంలో ఊరేగింపు నిర్వహించారు. రాత్రి 108 అడుగుల విద్యుత్ ప్రభావం ఏర్పాటు చేసి సాంస్కృతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తు న్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా ఆలయ కమిటీ నిర్వహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బేస్తవారిపేట ఎస్సై రవీంద్ర రెడ్డి తమ సిబ్బందితో ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించారు. అలాగే మండలంలోని మండలంలోని ప్రతి గ్రామంలో సంక్రాంతి వేడుకలను ప్రజలు రైతులు ఘనంగా నిర్వహించారు. సలకలవీడు గ్రామంలో టిడిపి మరియు వైసిపి పార్టీల ఆధ్వర్యంలో ప్రత్యేక పాట కచేరీలు నిర్వహించడంతో ఆ గ్రామంలో ఉద్రిక్తత వాతావరణం ఏర్పడడంతో పోలీసులు ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. కోనపల్లె తిరణాల సందర్భంగా భారీగా ఆ గ్రామ పరిసరాల్లో ప్రత్యేక బెల్ట్ షాపుల ద్వారా మద్యాన్ని అధిక ధరలకు విక్రయించడంతో మద్యం ప్రియులు మద్యం అమ్మకం దారులపై అసహనం వ్యక్తం చేశారు.

# కొలలపూడిలో కందిమళ్లకు సన్మానం

మార్టూరు, మేజర్‌న్యూస్: అభినవ నాటక రచన సార్వభౌమునిగా, అభినవ నాటక పితామహునిగా, నంది అవార్డు అందుకున్న కోలలపూడికి చెందిన డాక్టర్ కందిమల్ల సాంబశివరావుకు కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ మరియు డాక్టర్ ఈవి నారాయణ అండ్ శ్రీదేవి అక్షర సేవాసమితి ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా హై స్కూల్ నందు ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ ఈ.వీ.నారాయణ అధ్యక్షత వహించారు. కళాత్మక రంగంలోనూ, విద్యారంగంలోనూ, సేవా రంగంలోనూ డాక్టర్ కందిమల్ల సాంబశివరావు సేవలను వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వడ్డే గుంట సుబ్బారావు,లక్ష్మారెడ్డి, మంగళగిరి ఇంటిలిజెన్స్ డీఎస్పీ చిలక చంద్రమౌళి, బలగాని ఆంజనేయులు, సర్పంచ్ ఎం.సతీష్ కుమార్, కందిమల్ల బలరామయ్య, రంగబాబు, భాను ప్రతాప్, ఎస్.రంగారావు, కే.వీరరాఘవులు, వై.సుధాకర్, డి.వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



# చట్టమే ఆయుధం.. ప్రజల భద్రతే లక్ష్యం



**విధి నిర్వహణలో రాజీలేని దృక్పథం**

**నాగులుప్పలపాడులో శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతర నిఘా**

**ప్రజల భద్రతే లక్ష్యంగా ఎస్ఐ ఎస్కె రజియా సుల్తానా పోలీసింగ్**

చిన్న వివాదం చిచ్చుగా మారకముందే చెక్ పెడుతూ చట్టానికి పహారా కాస్తూ, శాంతికి భరోసిస్తూ నాగులుప్పలపాడులో ఎస్ఐ రజియా సుల్తానా విధి నిర్వహణలో రాజీలేని దృక్పథంతో శాంతి భద్రతలను కట్టుదిట్టంగా అమలు చేస్తూ, ప్రజల నమ్మకాన్ని సంపాదించుకుంటున్నారు. కఠినత్వం, కరుణ సమతుల్యంగా సాగుతున్న పోలీస్ పాలనలో మండలంలో శాంతి భద్రతలు కేవలం నిబంధనగా కాదు, నమ్మకంగా మారాయి. రాజీలేని విధి నిర్వహణతో, క్రమశిక్షణ, మానవీయతను సమన్వయం చేస్తూ, మండలాన్ని ప్రశాంత బాటలో నడిపించే పోలీస్ అధికారిణిగా ఆమె పనితీరు ప్రత్యేక గుర్తింపుగా నిలుస్తోంది.

సూర్యప్రతినిధి, ఒంగోలు

గ్రామీణ ప్రాంతాల్లో శాంతి భద్రతలను నిలబెట్టడం సవాలుగా మారుతున్న ఈ కాలంలో, నాగులుప్పలపాడు మండలంలో ప్రశాంత వాతావరణం కొనసాగుతుందంటే దానికి ప్రధాన కారణం కట్టుదిట్టమైన పోలీస్ నిఘా, రాజీ లేని చట్ట అమలు. ఈ బాధ్యతను ముందుండి మోస్తున్న ఎస్ఐ రజియా సుల్తానా, శాంతి భద్రతల పరిరక్షణను కేవలం విధిగా కాకుండా బాధ్యతగా భావిస్తూ పనిచేస్తున్నారు. మండలంలో ఎక్కడా చిన్న వివాదం పెద్ద సమస్యగా మారకుండా ముందస్తు పోలీసింగ్ను అమలు చేస్తున్నారు. సమస్యాత్మక గ్రామాలు, గతంలో ఘర్షణలకు దారితీసిన ప్రాంతాలపై ప్రత్యేక నిఘా పెట్టి, అవసరమైన చోట్ల బైండోవర్ కేసులు, కౌన్సిలింగ్, హెచ్చరికలతో శాంతి భద్రతలను కాపాడుతున్నారు. రాత్రి పూట గస్తీని పెంచి, అనుమానితుల కదలికలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించడం ద్వారా నేరాలకు అవకాశం లేకుండా చేస్తున్నారు. పండుగలు, జాతరలు,



సభలు, ర్యాలీల సమయంలో ముందస్తు భద్రతా ప్రణాళికలు రూపొందించి, పోలీస్ బలగాల సమన్వయంతో ప్రశాంత వాతావరణాన్ని కాపాడుతున్నారు. ముఖ్యంగా సామాజిక మాధ్యమాల ద్వారా చెలరేగే వదంతులు, ఉద్రిక్తతలకు దారితీసే ప్రచారాన్ని ముందే గుర్తించి అడ్డుకోవడంలో నాగులుప్పలపాడు పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరిస్తోంది.

### శాంతి భద్రతల విషయంలో..

శాంతి భద్రతల విషయంలో ఎలాంటి రాజీలేకుండా, విధి నిర్వహణలో నిక్కచ్చితనమే తన నినాదంగా పనిచేస్తున్న అధికారిణిగా ఎస్ఐ రజియా సుల్తానా ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు. చిన్న ఘటన అయినా సరే నిర్లక్ష్యం చేయకుండా స్పందించడం, సమస్యాత్మక ప్రాంతాలపై ముందస్తు నిఘా, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవడంలో ముందు వరుసలో ఉంటారు. ప్రజలతో నేరుగా మమేకమై, సమస్యలను విని వెంటనే పరిష్కార మార్గాలు చూపుతున్నారు.

### ట్రాఫిక్ సమస్యలపై ప్రత్యేక దృష్టి

శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ట్రాఫిక్ నియంత్రణ కూడా పోలీస్ శాఖకు ప్రధాన సవాల్గా మారింది. ఈ రెండు అంశాలపై సమతుల్యంగా దృష్టి సారిస్తూ పోలీస్ యంత్రాంగం పటిష్ట కార్యాచరణ చేపడుతోంది. పెరుగుతున్న వాహనాల సంఖ్యతో ట్రాఫిక్ సమస్యలు తీవ్రమవుతున్న నేపథ్యంలో, ట్రాఫిక్ క్రమశిక్షణపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ నియంత్రణను బలోపేతం చేస్తూ, రాంగ్ రూట్, నో పార్కింగ్, ఓవర్ స్పీడ్ వంటి ఉల్లంఘనలపై చర్యలు చేపడుతున్నారు. కేవలం జరిమానాలకే పరిమితం కాకుండా, ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజల్లో మార్పు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ప్రాధాన్యత, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్నారు. శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ట్రాఫిక్ సమస్యలపై సమన్వయంతో తీసుకుంటున్న ఈ చర్యల వల్ల ప్రజల్లో భద్రతాభావం పెరుగుతోందని, క్రమశిక్షణ వైపు మార్పు కనిపిస్తోందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.



# పాపినేని వారి ఇంట కొలువుదీరిన సంబరం

## మూడున్నర దశాబ్దాలుగా ఏటా బొమ్మల కొలువు

బాపట్ల, మేజర్న్యూస్: చూడముచ్చటగా సింగారించుకున్న అలంకారం బాపట్లలో కనువిందు చేస్తున్న బొమ్మల సింగారం.. ఏటా ఆ ఇంట కొలువు తీరే అంబరం.. రమణీయత ఉట్టిపడే ఇదొక అద్భుత సంబరం.. మూడున్నర దశాబ్దాలుగా వేలాది బొమ్మలను సేకరించి ఆ ఇంట ప్రదర్శించటం ఆనవాయితీగా వస్తుంది. సంక్రాంతి రోజుల్లో ప్రత్యేక ఆకర్షణీయమైన బొమ్మల కొలువు బాపట్లలో కనువిందు చేస్తుంది. సంక్రాంతిలో కనిపించే అందమైన సంస్కృతికి శ్రీకారం చుట్టారు బాపట్లకు చెందిన పాపినేని ధనలక్ష్మి కుటుంబం. 1984 నుంచి వివిధ రకాల బొమ్మలను సేకరించడం మొదలు పెట్టారు. విహారయాత్రకు వెళ్లిన ప్రతిసారి కొన్ని బొమ్మలు తీసుకురావటం



ఇంట్లో ప్రదర్శనగా ఉంచడం చేస్తున్నారు. కేవలం ఒకప్పుడు 10 బొమ్మలు మాత్రమే ఉండేవి. ఇప్పుడు కొన్ని వేల రకాల బొమ్మలు దర్శనమిస్తున్నాయి. ప్రకృతి రమణీయత ఉట్టిపడే అందాలు, అరుగాలం శ్రమించే అన్నదాతలు, అందంగా కనిపించే రమణీయ దృశ్యాలు, దేవాలయాలు, దేవుళ్ళ బొమ్మలు, దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఉన్న సుప్రసిద్ధ పర్యాటక కేంద్రాలు, పల్లె వాతావరణం ప్రతిబింబించేలా దృశ్యాలు, ముఖ్యంగా మతసామరస్యాన్ని చాటి చెప్పే అందమైన బొమ్మలు ఇక్కడకు తిలకించటానికి విచ్చేసిన చూపరులను కనువిందు చేస్తుంటాయి. ప్రతి ఏటా కొన్ని బొమ్మలను పెంచుకుంటూ వెళ్లి తాజాగా ఇప్పటివరకు వేల రకాల బొమ్మలను సేకరించగలిగారు. బొమ్మలు కొనటం ముఖ్యం కాదు. వాటిని భద్రపరచటంలోనే తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని గురు ధనలక్ష్మి తెలిపారు. ప్రతి బొమ్మను జాగ్రత్తగా అమర్చటం ప్రతి ఏడాది వాట్ని సంక్రాంతి, కనుమ పర్వదినాల్లో ప్రదర్శించటం జరుగుతుందని చెప్పారు. కుటుంబ సభ్యులందరూ కలసి ఇది ఒక వేడుకగా జరుపుకుంటారు. బొమ్మలు తిలకించడానికి వచ్చిన అతిథులకు చక్కటి గౌరవాన్ని అందించి తనివితీరా బొమ్మలను తిలకించేలా పాపినేని కుటుంబ సభ్యులు ఎంతో ఆసక్తి కనబరుస్తుంటారు.

# తెప్పోత్సవంలో మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య





కొండేపి, మేజర్న్యూస్: సంక్రాంతి సందర్భంగా కొండేపిలో శుక్రవారం కనుమ పండుగ రోజు అంగరంగ వైభవంగా తెప్పోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాములవారు శివుడు ఆంజనేయ స్వామి విగ్రహాలను సుందరంగా అలంకరించి జాళ్ళపాలెం రోడ్డులో ఉన్నటువంటి చెరువులో తెప్పోత్సవం నిర్వహిస్తారు. ఈకార్యక్రమానికి రాష్ట్ర మారీ టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారిని గ్రామంలోని ప్రధాన వీధుల్లో ఊరేగించారు తెప్పోత్సవ కార్యక్రమంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఈఓ ఆధ్వర్యంలో ముందస్తుగా సిఐ సోమశేఖర్ ఎస్ఐ ప్రేమ్ కుమార్ తమ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వసంతరావు, కూనంనేని రమేష్, టిడిపి నాయకులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# 18న మార్టూరులో అన్నా క్యాంటీన్ ప్రారంభం, ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

## హాజరుకానున్న మంత్రులు: ఎమ్మెల్యే ఏలూరి

మార్టూరు, మేజర్న్యూస్: తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీక, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఈనెల 18న మార్టూరులో అన్న క్యాంటీన్ను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రారంభించనున్నారు. ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని పర్చూరు నియోజకవర్గం అంతటా సేవ, అభివృద్ధి కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించనున్నారు. 18న ఉదయం 10 గంటలకు నాగరాజుపల్లి సెంటర్ వద్ద అన్న క్యాంటీన్ ప్రారంభిస్తారు. ఉదయం 11 గంటలకు కారంచేడు మండలం పోతినవారిపాలెంలో మహానేత ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రులు గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్లు హాజరుకానున్నారు. సాయంత్రం 5 గంటలకు అనంతవరం గ్రామ అభివృద్ధి దిశగా రూ.1.50 కోట్ల అంచనా వ్యయంతో రోడ్లు, సైడ్ డ్రైన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. తర్వాత గ్రామంలో ఎన్టీఆర్ కళాపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నాటక పోటీల్లో పాల్గొంటారు.



# బాపట్ల మస్తాన్ ఆవులియా దర్గా ఉరుసు



బాపట్ల, మేజర్న్యూస్: బాపట్ల మస్తాన్ అవులియా దర్గా ఉరుసు మహోత్సవం అత్యంత ఘనంగా జరిగింది. ఈ వేడుకను చూసేందుకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఉరుసు మహోత్సవానికి భక్తులు వేలాదిగా పాల్గొన్నారు, మతసామరస్యానికి ప్రత్యేకంగా ఈ దర్గా నిలుస్తుందని గంధం జెండా ఊరేగింపు 145వ ఉరుసు మహోత్సవాన్ని తిలకించేందుకు, కులాలకు మతాలకు అతీతంగా మహిళలు అనేకమంది ఆరాధిస్తూ గంధం ఉర్సులో పాల్గొని దీపాధన చేసి మీలాదే షరీఫ్ పండుగ కూడా జరుపుకున్నారు. 17 సాయంత్రం తహలీల్ ఫాతిమా ప్రత్యేక వేడుక ఆరాధన కూడా జరుగుతుందని దర్గ కమిటీ నిర్వాహకులు తెలియజేశారు.

# ఉలిచిలో సంక్రాంతి వేడుకలు





ఒంగోలు, మేజర్‌న్యూస్: మండలంలోని ఉలిచి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఎన్టీఆర్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సాంప్రదాయ పొట్టేళ్ల పందాలను నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి పోటీలను ప్రారంభించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలు నుండి 25 పొట్టేలు వచ్చాయి. మొదటి నాలుగు స్థానాల్లో నిలిచిన వాటికి నగదు బహుమతులు, కప్పులు అందించారు. మొదటి బహుమతి ఉలిచి గ్రామానికి చెందిన కంచరగుంట శ్రీనివాసరావు 20 వేలు, కప్పు( మండవ రత్తమ్మ కుటుంబసభ్యులు) రెండవ బహుమతి విల్లా పెద్దమ్మ నెకునంబాదు 15వేలు కప్పు (మండవ సుబ్బారావు కుటుంబ సభ్యులు) 3వ బహుమతి నాలి వెంకట ప్రసాద్ నాగంబోట్లపాలెం 10 వేలు కప్పు(చేజెర్ల శేఖర్, చుంచు వాసుబాబు) 4వ బహుమతి పోలేరమ్మ తల్లి నెకునంబాదు 5వేలు కప్పు (కందిమల్ల నీహారులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ సభ్యులు చుంచు సింగయ్య, మండవ సుబ్బారావు, మన్నె హరిబాబు, చుంచు లక్ష్మీ నారాయణ, పోకూరి వెంకటేష్, మండవ మల్లికార్జున, యర్రా ఆంజనేయులు, యర్రంనేని వెంకట శేషయ్య, చుంచు రామాంజనేయులు, నన్నపనేని వెంకటరావు, బట్టాల వెంకటరావు, ఈమని అంజయ్య, దాసరి భరత్, కొమ్ము అచ్యుత్ పరిసర గ్రామాల ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## మంచిగా చదవండి - విజయం సాధించండి

మార్టూరు, మేజర్‌న్యూస్: మంచిగా చదివి విజయం సాధించేవరకు విద్యార్థులు కృషి చేయాలని కొండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఈ.వి.నారాయణ అన్నారు. కోలలపూడి హై స్కూల్ నందు డాక్టర్ ఇ.వి.నారాయణ అండ్ శ్రీదేవి అక్షర సేవా సమితి ఆధ్వర్యంలో 2025వ సంవత్సరంలో పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ చేయడం జరిగిందిఈ కార్యక్రమానికి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పి.కృష్ణ ప్రసాద్ అధ్యక్షత వహించారు. కొండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ద్వారా ఉమ్మడి ఏపీలో గత 20 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం 600 మందికి స్కాలర్షిప్ అందిస్తూ, కోలలపూడి గ్రామంలో కూడా గత మూడు సంవత్సరాల నుండి ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేస్తున్న డాక్టర్ ఈ.వి.నారాయణ సేవలను వక్తలు కొనియాడారు. సంపాదనే కాకుండా సేవాగుణం కూడా ప్రతి ఒక్కరిలో ఉండాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో 49 విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేశారు. ట్రస్ట్ ఉపాధ్యక్షులు వడ్డే గుంట సుబ్బారావు, లక్ష్మారెడ్డి, మంగళగిరి ఇంటెలిజెన్స్ డీఎస్పి చిలక చంద్రమౌళి, బలగాని ఆంజనేయులు, సర్పంచ్ ఎం.సతీష్ కుమార్, కందిమల్ల బలరామయ్య, రంగబాబు, భాను ప్రతాప్, ఎస్.గంగారావు, కె .వీరరాఘవులు, వై.సుధాకర్, వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

## సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ రద్దు చేయాలి



బాపట్ల, మేజర్‌న్యూస్: సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ రద్దు కోసం ఫిబ్రవరి 5న ఆల్ ఇండియా జాక్టో ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య పక్షాన ఢిల్లీలో జరిగే చలో ఢిల్లీ పార్లమెంట్ మార్చ్ కు పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు తరలి రావాలని బాపట్ల జిల్లా అధ్యక్షులు బడుగు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. రాష్ట్రోపాధ్యాయ సంఘం బాపట్ల జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బడుగు శ్రీనివాస్ మాట్లాడుతూ టెట్ విషయంలో ఉపాధ్యాయులు ఆందోళనలో ఉన్నారని పేర్కొన్నారు. ఇటీవల ఉద్యోగులకు చెల్లించిన కరువు భత్యం బకాయిల విషయంలో రిజెక్ట్ చేసిన బిల్లులు డి డి ఓ లు తిరిగి రీ సబ్మిట్ కు అవకాశం కల్పించక పోవడం వలన కరువు భత్యం బకాయిలు కొందరికి మాత్రమే జమ అయ్యాయని, పూర్తి బకాయిల చెల్లింపు జరగలేదని రిజెక్ట్ అయిన బిల్లులు తిరిగి రీ సబ్మిట్ కొరకు డిడిఓ లకు సి ఎఫ్ ఎం ఎస్ సాంకేతిక అనుమతి కల్పించి మరల బిల్స్ సమర్పించే అవకాశం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటి వరకు చెల్లించిన బకాయిలు గోరంత మాత్రమే నని 12 పిఆర్సి నియమించాలని,ఉద్యోగ ఉపాధ్యాయులకు లీవ్ ఎన్కాష్మెంట్ బకాయిలు చెల్లించాలని తదితర ఆర్థిక బకాయిల విషయమై ఎస్ టి యు ఉద్యమ కార్యాచరణ ప్రకటించిందని పేర్కొన్నారు. హై స్కూల్లో కొనసాగుతున్న మోడల్ ప్రైమరీ స్కూల్ కు వేరుగా డైస్ కోడ్ కేటాయించి పిఎస్ హెచ్ఎం లకు నిర్వహణాధికారాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి పివి నాగరాజు, ఉపాధ్యాయ వాణి కన్వీనర్ నూర్ భాషా సుభాని, రాష్ట్ర కౌన్సిలర్లుగుగ్గిలం ఉదయ్ శంకర్, డివి సుబ్బారావు, వంకా ప్రభాకర్ రావు, ఇతర కార్యవర్గ సభ్యులు పి.శివాంజనేయులు,తోట శివయ్య, ఏవి నారాయణ, బత్తుల నాగరాజు,బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.



## నందనవనంలో విజేతలకు బహుమతులు అందజేసిన పెంచికల

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నందనవనం గ్రామంలో సంక్రాంతి సంబరాల సందర్భంగా మెగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గెలుపొందిన విజేతలకు నందనవనం తెలుగుదేశం పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షుడు కావేటి నారాయణ, పెంచికల రామకృష్ణ, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎస్కే కాసిం, కొప్పు సత్యనారాయణ, కొల్లూరు శివ నారాయణ, గంధం ఆదినారాయణ, సర్పంచ్ కృపారావు పాల్గొని బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి రూ.30116లు, రెండవ బహుమతి రూ.20116లు, మూడో బహుమతి రూ.10116లు కావేటి వెంకటనారాయణ, షేక్ నాసర్ మహమ్మద్, పరిసెపోగు కృపారావు దాతలను గ్రామ కమిటీ సభ్యులు అభినందించారు.




## జరుబులవారిపాలెంలో నేమ్ బోర్డులు ఏర్పాటు

కారంచేడు, మేజర్‌న్యూస్: కారంచేడు మండలం జరుబులవారిపాలెం గ్రామంలో సర్పంచ్ మాదాసు కుమారి పంచాయితీ కార్యదర్శి వై వినయ్ పాల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఊరు పేరు తెలిసేలా నేమ్ బోర్డులను నాలుగు చోట్ల ఏర్పాటు చేశారు. నేమ్ బోర్డు ఏర్పాటు చేయడం వల్ల కొత్తవారు ప్రయాణికులు ఊరిని సులభంగా గుర్తుపట్టడానికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. నేమ్ బోర్డుపై మన ఊరు శుభ్రత మన బాధ్యత, ఈ పరిసరాల్లో చెత్తాచెదారాలు వేయరాదు, ప్రజల సహకారమే ప్రగతికి శ్రీకారం అని ముద్రించారు. పంచాయతీ కార్యదర్శి వినయ్ పాలు మాట్లాడుతూ గ్రామములో ప్రజలు ఇంటిలోని చెత్తను గాని ఇంకా ఏమైనా వ్యర్థపదార్థాలను గాని రోడ్ల వెంబడి వేయకుండా మీ ఇంటి వద్దకు వచ్చే క్లాప్ మిత్ర కోటయ్యకి ఇచ్చి గ్రామ పరిశుభ్రతకి ప్రజలు సహకరించాలని తెలిపారు. ముఖ్యముగా కేశవరప్పాడు రోడ్డు ఎంట్రన్స్ లో ఎన్ని సార్లు చెత్త వేయవద్దు అని చెప్పిన ప్రజలు అక్కడే వేస్తున్నారని ఇక నుండి ఆలా వేస్తే శ్రీయుత జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు రూ.100/- ఫైన్ విధించడం జరుగుతుందని తెలియజేసారు. ప్రజలంతా పంచాయతీ సిబ్బందికి సహకరించాలని కోరారు.

## విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి





బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం కొండు భొట్ల వారి పాలెం గ్రామంలో శ్రీ వినాయక స్వామి వెంకటేశ్వర దేవస్థానం ఆధ్వర్యలో సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామంలో వివిధ క్రీడా పోటీలు,ముగ్గుల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారతీయులందరూ అతి పెద్ద పండుగ చేసుకునే పండుగ సంక్రాంతి అని సంక్రాంతి యొక్క సాంప్రదాయం విలువలను తెలుగువారి విశిష్టతను తెలియజేసేందుకే పండుగ ప్రత్యేకతను తెలియపరిచేందుకు ఇలాంటి పోటీలు నిర్వహించడం జరిగిందని గ్రామంలో గుడి బడి ఉండాలనే సంకల్పంతో ఈ గుడి నిర్మాణం చేపట్టడం జరిగిందని ఇలాంటి దేవస్థానం ఈ ప్రాంతంలో ఎక్కడా లేదని ప్రతి ఒక్కరూ ప్రతిరోజు దేవాలయాన్ని సందర్శించాలని ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీరామ నారాయణ వెంకట కుమార్ ఆట్ల మణికంఠ అర్ధంకి మాధవరావు నామన రవికుమార్ సాయి వర్మ చిన్నారులు,మహిళలు పాల్గొన్నారు.



## ఘనంగా ముగ్గుల పోటీలు

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల మండలం పేరాల గణేష్ యూత్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని జక్కావారి వీధిలో ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో మహిళలు, యువతులు ఉత్సాహంగా పాల్గొని రంగురంగుల ముగ్గులతో వీధిని కళకళలాడించారు. సంప్రదాయ పండుగ వాతావరణంలో నిర్వహించిన ఈ కార్యక్రమం స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది. సంక్రాంతి పండుగ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ఇటువంటి కార్యక్రమాలు అవసరమని నిర్వాహకులు తెలిపారు.





## విశేషాలంకరణలో కామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురంలోని అతిపురాతన చరిత్ర కలిగిన మహిమాన్వితమైన శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానం నందు మకరసంక్రాంతి సందర్భంగా అమ్మవారిని స్వామివారిని గురువారం విశేష అలంకరణ చేసి పూజలను దేవస్థానం అర్చకులు శ్రీకృష్ణశర్మ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారికి అమ్మవారికి పంచామృత అభిషేకం పూజలు నిర్వహించి తదుపరి పట్టువస్త్రాలు పూలమాలలతో విశేషాలంకరణ చేసి కుంకుమార్చన ఇతర పూజలు నిర్వహించారు. తెలుగువారి సంప్రదాయ సంస్కృతిని తెలియజేసే మకరసంక్రాంతి పర్వదినం పండుగ సందర్భంగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొని శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామిని దర్శించుకుని పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## అక్షర యోధుడు త్రిపురనేని



బాపట్ల మేజర్‌న్యూస్: త్రిపురనేని రామస్వామి 83 వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో టౌన్ హాల్ జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు సందర్భంగా ఆయన గుర్తు చేసుకుంటూ ఫోరం ఫర్ బెట్టర్ కార్యదర్శి పి సి మాట్లాడుతూ తన రచనల ద్వారా ప్రజల్లో స్వాతంత్ర్య కాంక్ష రగిల్చిన సమరయోధులు త్రిపురనేని రామస్వామి.అక్షరాలనే ఆయుధాలుగా చేసుకొని, ప్రజలను జాగృతం చేశారు. 'వీరగంధము తెచ్చినారము, వీరు ఎవ్వరో తెలుపుడి'. అంటూ జనం లో ఉత్సాహం నింపారు. సామాజిక న్యాయసాధన కోసం తన జీవితాంతం శ్రమించారు. అసమానతలపై అలుపెరుగని పోరాటం చేశారు. హేతువాదిగా ,మానవతావాదిగా,సంఘ సంస్కర్తగా తెలుగు జాతికి ఆయన చేసిన సేవలు అజరామరం. 1929 లో జరిగిన ఆంధ్ర మహా సభ ఆయనను 'కవిరాజు' గా కీర్తించింది. ఈ కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు న్యూస్ పేపర్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.


సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# వైభవంగా ముగిసిన ధనుర్మాస ఉత్సవాలు

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన పుల్లలచెరువులో ధనుర్మాస ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా ముగిశాయి. గత నెల రోజులుగా బ్రహ్మ ముహూర్తంలో భక్తులు జరిపిన గోదాదేవి సేవలు, నగర సంకీర్తనలతో గ్రామమంతా ఆధ్యాత్మిక పరవశంలో మునిగిపోయింది. ధనుర్మాసం సందర్భంగా ప్రతిరోజూ తెల్లవారుజామునే భక్తులు భజనలు,కీర్తనలతో నగర సంకీర్తన నిర్వహించారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామివారికి పల్లకి సేవను కనుల పండువగా జరిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన కోలాట ప్రదర్శనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. గ్రామంలోని వీధులన్నీ హరిహర ధ్వనులతో, భక్తి గీతాలతో మార్మోగిపోయాయి.



స్థానిక ఆలయ మండపంలో శ్రీ కోదండరామ స్వామి వారికి, సీతా లక్ష్మణ ఆంజనేయ సమేత ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు జరిగాయి.అర్చకులు శేష భట్టారు అనంతాచార్యులు, శంకర్ స్వామిలు శాస్త్రోక్తంగా ఈ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి స్వామివారికి అభిషేకాలు నిర్వహించి, మొక్కులు తీర్చుకున్నారు నిర్వాహకుల ప్రత్యేక చొరవ ఈ ఉత్సవాలను విజయవంతం చేయడంలో ఆలయ ధర్మకర్త కొర్లకుంట్ల జానకి రఘు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గోపవరపు వెంకట గురునాథంలు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. భక్తులందరి సహకారంతో నెల రోజుల పాటు ధనుర్మాస ఉత్సవాలు అత్యంత వైభవ ంగా సాగాయని వారు హర్షం వ్యక్తం చేశారు.



## కోలాటాన్ని ప్రారంభించిన ఎస్ఐ వెంకటేశ్వరనాయక్

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మకరసంక్రాంతి సందర్భంగా గురువారం మండల కేంద్రమైన సిఎస్‌పురం బస్టాండు కూడలివద్ద పట్టణంలోని సంగిశెట్టి బ్రదర్స్ కుటుంబాలు నిర్వహించిన కోలాటం ప్రదర్శనను స్థానిక ఎస్ఐ యం.వెంకటేశ్వరనాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా యస్ఐ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో తెలుగుప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో సంప్రదాయబద్దంగా జరుపుకునే సంక్రాంతి పండుగ వేడుకలు సందర్భంగా ప్రజలను ఉత్సాహపరిచే విధంగా కోలాటం, క్రీడలు, వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని యస్ఐ అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు సంగిశెట్టి బ్రదర్స్ అధ్వర్యంలో యఐ వెంకటేశ్వరనాయక్‌ను సత్కరించి అభినందన శుభాకాంక్షలు తెలిపారు.



## రసవత్తరంగ ఒంగోలు జాతి ఎడ్ల బల్ల ప్రదర్శన

పర్చూరు, మేజర్ న్యూస్: మండలంలోని అన్నం బోట్ల వారి పాలెం గ్రామంలో కీ:శే గోరంట్ల రత్తయ్య చౌదరి ప్రాంగణంలో. సంక్రాంతి రైతు సంబరాలు. భాగంగా గత ఐదు రోజుల నుండి విద్యుత్ దీపాల కాంతులలో ప్రేక్షకుల కేరింతల నడుమ ఒంగోలు జాతి ఎడ్ల బలప్రదర్శన రసవత్తరంగా సాగుతున్నాయి. ఐదు రోజులుగా నిర్వహిస్తున్న పోటీలలో 60 జతల ఎడ్ల జతలు పాల్గొన్నాయి శుక్రవారం జరిగిన సీనియర్స్ విభాగంలో 9 జతల ఎడ్ల నువ్వా నేనా అన్నట్లు తమ బలాన్ని ప్రదర్శించాయి. ఈ పోటీలను తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుండి కాక దూర ప్రాంతాల నుంచి వేల సంఖ్యలో అన్నం పట్ల వారి పాలెం గ్రామానికి ప్రజలు విచ్చేస్తుండడంతో. గ్రామంలో సందడి నెలకొంది. గ్రామంలో వాహనాలు నిలిపేందుకు స్థలాలు లేకపోవడంతో జాతీయ రహదారిపై కిలోమీటర్ల దూరంలో వాహనాలు నిలిపి నడక ద్వారా ప్రాంగణానికి చేరుకుంటున్నారు. మొదటి బహుమతి లక్ష 16 వేల రూ. రెండో స్థానంలో విజయం సాధించిన ఎడ్ల జతకు 75.116 రూ. బహుమతులు అందజేయనున్నారు. నిత్యం. పని ఒత్తిడిలో మానసిక ఆనందానికి దూరమై. పట్టణాల నుండి పల్లెలకు వచ్చి ప్రజల కేరింతలు నడుమ ఎడ్ల బల పదర్శనను తిలకిస్తు పల్లెల్లో పండుగ వాతావరణాన్ని. ఆస్వాదిస్తున్నారు. ఈ పోటీలకు వ్యాఖ్యాతగా శ్రీనివాసరావు నిర్వహిస్తున్నారు.

## ఆనంద ఉత్సాహాలతో జరుపుకున్న సంక్రాంతి పండుగ

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని ఆయా గ్రామ ప్రజలు సంక్రాంతి పండుగను మూడు రోజులు పాటు సాంప్రదాయబద్ధంగా ఘనంగా జరుపుకున్నారు. బుధవారం భోగి సందర్భంగా ఉదయం నుంచే భోగి మంటలు వెలిగించి సాంప్రదాయ బద్ధంగా పాత వస్తువులను దహనం చేశారు. ఇళ్ళ ముందర రంగు రంగు ముగ్గులు, గొబ్బెమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రెండవ రోజైనా గురువారం మకర సంక్రాంతి పర్వదినం దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, హెూమాలు నిర్వహించారు. హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలు పండుగ శోభను మరింత పెంచాయి. ఇళ్లలో సాంప్రదాయ పిండివంటలు సిద్ధం చేసి బంధుమిత్రులతో ఆనందం, అభిప్రాయాలు పంచుకున్నారు. మూడవరోజు శుక్రవారం కనుమ పశువుల పూజలు, గ్రామీణ క్రీడలతో ఉత్సాహంగా జరుపుకున్నారు. పల్లెల్లో కోలాటాలు, ఆటపాటలతో సందడి నెలకొంది. ఎద్దులు, ఆవులను సాంప్రదాయబద్ధంగా అలంకరించి పూజలు నిర్వహించారు. మూడు రోజులు పాటు సాగిన ఈ సంక్రాంతి వేడుకలు పండుగ వాతావరణాన్ని నింపాయి.



## సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు తెలియపరచాలి

రేపల్లె, మేజర్‌న్యూస్: భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుసూదనరావు సూచించారు. గురువారం పట్టణంలోని ఏడో వార్డులో పట్టణ ఆదర్శ వేదిక ఆధ్వర్యంలో ఆటల, పాటల, ముగ్గుల పోటీలను నిర్వహించారు ఈ సందర్భంగా డిఇఇ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ప్రతి అంశములు పోటీ తత్వంతో ప్రతి నిమిషాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పట్టణ ఆదర్శ వేదిక కన్వీనర్ యడ్లపల్లి కిషోర్ బాబు మాట్లాడుతూ సంక్రాంతి సందర్భాన్ని పుష్కరించుకొని మహిళలందరినీ ఒకచోటకు సమకూర్చి వారితోపాటు పిల్లలకు ఆటల పాటల పోటీలు నిర్వహించి మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించడం గత కొన్ని సంవత్సరాలుగా పట్టణ ఆదర్శ వేదిక ఆధ్వర్యంలో చేపడుతున్నామని దీనికి దాతల సహకారంతో బహుమతులు కూడా అందిస్తున్నా మని తెలిపారు అనంతరం ఆటల పోటీలలో గెలుపొందిన త్రో బాల్ లో సాయిబాబు నాగచైతన్య ఈశ్వర్ మ్యూజికల్ చైర్ లో అభిజ్ఞ,తస్విక, హేమశ్రీ, లెమన్ స్పూన్ పోటీలో ఆద్య, ఎస్కే మైస, సుదీప్తి, బెలూన్ పోటీలో జ్యోతి,వనజ, లక్ష్మి, రాజి ముగ్గుల పోటీలలో ప్రథమ బహుమతి లక్ష్మి ద్వితీయ బహుమతి కుసుమ తృతీయ బహుమతి శిరీష లకు బహుమతులు అందజేసి పాల్గొన్న ప్రతి మహిళ కూడా బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆదర్శ వేదిక అధ్యక్షులు బివి మోహన్ రావు కొడాలి ఆనందరావు,కన్నా నటరాజ్, రామకృష్ణ, జి సాంబశివరావు, సాధు విజయకుమార్, నాంచారయ్య, కిరణ్ మాస్టర్, రవి, మాధవి టీచర్ ప్రవీణ టీచర్ అనుపమ టీచర్ నాగేశ్వరావు శ్రీనివాస దీక్షితులు తదితరులు పాల్గొన్నారు.



## శివాలయంలో హుండీచోరీ - ఛేదించిన పోలీసులు





సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురంలోని శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానంలోని గురువారం రాత్రి తలుపుల తాళాలు పగులగొట్టి హుండీచోరీ జరిగిన సంఘటన జరిగినది. కేసు నమోదు చేసి హుండీచోరీని గంటల వ్యవధిలో ఛేదించిన యస్ఐ వెంకటేశ్వరనాయక్ కృషికి పలువురు అభినందనలు తెలిపారు. వివరాలకు గురువారం రాత్రి సుమారు 12గంటల సమయంలో దేవస్థానం తలుపులు కొంచెం తెరుచుకుని ఉన్నట్లు గమనించిన సమీపంలో నివసిస్తున్నవారు గమనించి దేవస్థానం అర్చకులు శ్రీకృష్ణశర్మకు స్థానికులకు తెలుపగా వెంటనే అర్చకులు, స్థానికులు దేవస్థానం ఆవరణలో వెళ్లి పరిశీలించి స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. అర్చకులు శ్రీకృష్ణశర్మ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసిన స్థానిక యస్ఐ యం.వెంకటేశ్వరనాయక్ సిబ్బందితో కలిసి శుక్రవారం ఉదయం దేవస్థానంలోని హుండీచోరీ జరిగిన తీరును పరిశీలించి వెంటనే సంఘటన స్థలంలో తాళాలు, హుండీని పగులగొట్టడానికి ఉపయోగించిన గునపం ఉండటంతో పట్టణంలోని వి.ఆర్.నగర్ ప్రాంతానికి చెందిన బండారుగురవయ్య కుమారుడు రాంప్రసాద్ అనే సుమారు 18సంవత్సరాలపైబడి వయస్సు గల యువకుని పట్టుకుని అతనివద్ద ఉన్న సుమారు 64,800 రూపాయలను స్వాధీనం చేసుకున్నట్లు విచారించగా గతంలో స్థానిక ల్యాబ్, ఇతర ప్రాంతాల్లో దొంగతనం చేసినట్లు తెలిపినట్లు కేసునమోదు చేసి నిందితుడిని అరెస్టుచేసినట్లు నిందితుడు రాంప్రసాద్‌ను నగదును కోర్టుకు హాజరుపరచనున్నట్లు యస్ఆ తెలిపారు. సంఘటన స్థలాన్ని ఒంగోలు క్లూస్ టీమ్ పరిశీలించారు. సంఘటన జరిగిన గంటల వ్యవధిలో చోరీని ఛేదించిన యస్ఐ వెంకటేశ్వరనాయక్‌ను పలువురు ప్రశంసించారు.

## ఈనెల 19న బొడ్డువానిపాలెంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

కొరిశపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని బొడ్డువారిపాలెం గ్రామంలో ఈనెల 19వ తేదీన బస్టాండ్ సెంటర్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని మంత్రి గొట్టిపాటి రవికుమార్ చే ప్రారంభించనున్నట్లు మండల టిడిపి నాయకులు తెలిపారు అదే రోజు బొడ్డువానిపాలెంలో రామాలయం వద్ద నూతన కమ్యూనిటీ హాలును మంత్రి గొట్టిపాటి ప్రారంభిస్తారని ఈ కార్యక్రమాలకు మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు హాజరుకావాలన్నారు.



## సంక్రాంతి పండుగ అంటే ముగ్గుల పండుగ

రేపల్లె, మేజర్‌న్యూస్: సంక్రాంతి పండుగ వచ్చిందంటే మహిళల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయవచ్చు అని అరవపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉదయభాను తెలిపారు. శుక్రవారం రేపల్లె మండలం పెద్ద అరవపల్లి గ్రామంలో యూత్ కుర్రవాళ్ళు ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా ముగ్గులు పోటీలు ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో మహిళలు పిల్లలు పెద్దలు పాల్గొని ఉత్సాహంగా పాల్గొని ముగ్గులు పోటీలు నిర్వహించినారు. ముగ్గులు పోటీ కార్యక్రమానికి న్యాయ నిర్ణీతగా ప్రధానోపాధ్యాయురాలు ఉదయభాను వ్యవహరించారు పోటీలలో గెలుపొందిన మొదటి బహుమతిగా స్వప్న. లక్ష్మీ దుర్గ ,సుప్రియ, 3000 రూపాయలు రెండో బహుమతిగా లంకమ్మ. నాగలక్ష్మి. సుధారాణి. 2000 రూపాయలు మూడో బహుమతిగా



లీల దుర్గ, భాగ్యలక్ష్మి.1000 రూపాయలు బహుమతిగా అందజేసినారు. అంతేకాకుండా ఈ పోటీలలో పాల్గొన్న ప్రతి మహిళకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం. ఉదయభాను మాట్లాడుతూ పెద్ద అరవపల్లి గ్రామంలో ప్రజలందరికీ భోగి సంక్రాంతి కనుమ శుభాకాంక్షలు తెలియజేస్తూ. ఈ కార్యక్రమంలో గ్రామస్తులందరూ పాల్గొని పోటీలు నిర్వహించడం చాలా ఆనందకరమని ఇలాంటి కార్యక్రమములో ఎన్నో జరగాలని యూత్ కుర్రాళ్లకు అభినందనలు తెలియజేసినారు. అనంతరం హెచ్ఎం ఉదయభాను గ్రామస్తులు సత్కరించారు.

## వేరువేరు ప్రమాదాలలో ముగ్గురు వ్యక్తుల దుర్మరణం

కొరిశపాడు, మేజర్ న్యూస్: మండలంలోని జాతీ య రహదారిపై శుక్రవారం జరిగిన వేరువేరు ప్రమాదా లలో ముగ్గురు వ్యక్తులు దుర్మ రణం పాలైనట్లు మేదరమెట్ల ఎస్సై షేక్ మహమ్మద్ రఫీ తెలిపారు మండలంలోని పిగుడిపాడుకు చెందిన తాడి వెంకయ్య తన తల్లి మహాలక్ష్మితో కలిసి టీవీఎస్ మోపెడు పై అద్దంకి వెళుతుండగా వెంకటాపురం క్రాస్ రోడ్డు వద్ద బొలెరో కారు అదుపుతప్పి ఢీకొనడంతో తల్లి కొడుకు మృతిచెందారు అదేవిధంగా తిమ్మన పాలెం వద్ద జాతీయ రహదారిపై జరిగిన మరో ప్రమాదంలో కారు డివైడర్ను ఢీకొనగా కారులో ప్రయాణిస్తున్న నెల్లూరుకు చెందిన షేక్ జాఫర్ షరీఫ్ మృతి చెందగా మరో ఇద్దరికి స్వల్ప గాయాలు అయినట్లు ఎస్సై మహమ్మద్ రఫీ తెలిపారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

# పగటిపూట దొంగతనాలు చేస్తున్న అంతర్రాష్ట్ర దొంగ అరెస్టు

- 159 గ్రాముల బంగారం, నగదు స్వాధీనం
- నిందితుడి వివరాలు వెల్లడించిన డిఎస్పీ ఎండి మోయిన్



చీరాల, మేజర్‌న్యూస్: పగటిపూట ఇంటి నేరాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగను చీరాల 1 టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. చీరాల ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని కెపాల్ కాలనీలో జరిగిన పగటిపూట ఇంటి దొంగతనం కేసులో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి స్వల్ప కాలంలోనే ముద్దాయిని పట్టుకొని దొంగిలించిన సొత్తును స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు వివరాలను చీరాల డీఎస్పీ ఎండి. మోయిన్ మీడియాకు వెల్లడించారు. నిందితుడు రంగనాథం కిరణ్ (32), గూడూరు పట్టణం, నెల్లూరు జిల్లా నివాసి కాగా, ఇతనిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుమారు 65 దొంగతన కేసులు నమోదై ఉన్నట్లు తెలిపారు. పగలు సమయంలో ఇళ్లకు తాళాలు వేసి ఉన్న సమయంలో చోరీలు చేయడంలో ఇతడు నిపుణుడని చెప్పారు. ఈ కేసులో ఫిర్యాదిదారు పుట్ట ఫణి రాజా, భర్త కోటి రెడ్డి, కెపాల్ కాలనీ, దేశాయిపేట పంచాయతీ, వేటపాలెం మండలం నివాసి. ఫిర్యాదిదారు ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లిన సమయంలో తాళం, లాకర్ పగలగొట్టి సుమారు రూ.2.30 లక్షల విలువైన 15 సవర్ల బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయని పోలీసులు తెలిపారు. దర్యాప్తు చేపట్టిన ప్రత్యేక బృందం నిందితుడిని అరెస్ట్ చేసి చీరాల, సిద్ధవటం, రేపల్లె, గిద్దలూరు కేసులకు సంబంధించిన మొత్తం 159 గ్రాముల బంగారం (ప్రస్తుత మార్కెట్ విలువ రూ.20,67,000/-)తో పాటు రూ.20,000 నగదును స్వాధీనం చేసుకున్నట్లు డి.ఎస్.పి మీడియా కు వెల్లడించారు..స్వల్ప కాలంలోనే ముద్దాయిని అరెస్ట్ చేసి దొంగిలించిన సొత్తును రికవరీ చేసిన చీరాల డీఎస్పీ ఎండి. మోయిన్, చీరాల వన్ టౌన్ సీఐ ఎస్. సుబ్బారావు, ఎస్సై జి. రాజ్యలక్ష్మి, చీరాల వన్ టౌన్ పోలీస్ సిబ్బంది మరియు చీరాల సబ్ డివిజన్ ఐడి పార్టీ సిబ్బందిని బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.



## రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని ఒకరి మృతి

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: దర్శి అద్దంకి రోడ్డులో రెడ్డి నగర్ గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒక యువకుడు మృతి చెందాడు, మరో యువకునికి తీవ్ర గాయాలయ్యాయి. పల్నాడు జిల్లా, నూజెండ్ల మండలం ముప్పరాజువారిపాలెం గ్రామానికి చెందిన ఎంబీబీఎస్ హైదరాబాదులో చదువుతున్న ఉప్పుటూరి ప్రసన్నకుమార్ సంఘటనా స్థలంలోనే అక్కడికక్కడే మృతి చెందాడు. ఎంబిబిఎస్ విద్యార్థి ఉప్పుటూరి ప్రసన్నకుమార్ ముప్పరాజువారిపాలెం నుండి అమ్మమ్మగారి ఊరైన కెల్లంపల్లి గ్రామానికి పండుగకు వచ్చి స్నేహితుడు ఊరైన పులిపాడు గ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళుతున్నాడు. దర్శి మండలం చౌటపాలెం గ్రామానికి చెందిన ఏసుబాబు దర్శి నుండి అద్దంకి ద్విచక్ర వాహనంపై వస్తు ఎదురుగా రెండు వాహనాలు ఢీకొన్నాయి. ఈ సంఘటనలో ఎంబిబిఎస్ విద్యార్థి ఉప్పుటూరి ప్రసన్నకుమార్ అక్కడికక్కడే మరణించాడు. తీవ్ర గాయాలైన ఏసుబాబును ముండ్లమూరు 108 ఈఎంటి బాలకృష్ణ, పైలెట్ దార కోటయ్య ప్రథమ చికిత్స చేసి దర్శి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రభుత్వ ఆస్పత్రి వైద్యాధికారులు ఏసుబాబుకు చికిత్సలు నిర్వహించి మెరుగైన చికిత్స కొరకు ఒంగోలు రిమ్స్ కు తరలించారు. కొడుకు మృతితో తల్లిదండ్రులు ఉప్పుటూరి మోహన్ రావు తల్లి నాగసుబ్బులు సంఘటనా స్థలంలో బోరున విలపిస్తున్నారు. చేతికి అంది వచ్చిన కొడుకు మరణించడంతో తల్లిదండ్రులు, బంధువులు రో ధనలు చూపరులను కన్నీటి పర్యంతం చేశాయి.



## వాడరేవులో పల్లెనిద్ర

చీరాల, మేజర్‌న్యూస్: గ్రామాల్లో ప్రజల భద్రతపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా పల్లెనిద్ర కార్యక్రమాన్ని వాడరేవులో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ శేషగిరిరావు, ఎస్సై చంద్రశేఖర్ పాల్గొన్నారు. గ్రామస్థులతో మాట్లాడి రాత్రి వేళల్లో తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై సూచనలు చేశారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా ఘటనలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజల సహకారంతోనే నేరాలను నియంత్రించవచ్చని పోలీసులు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పంగులూరు, మేజర్‌న్యూస్: పూర్వ విద్యార్థులు ఒకరినొకరు పలకరించుకొని గత జ్ఞాపకాలను నెమరు వేసుకొనే ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయడం అభినందనీయమని బూదవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పూసల రఘురామయ్య అన్నారు. మండలంలోని బూదవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు శుక్రవారం పాఠశాలలో "గెట్ టు గెదరుకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రఘురామయ్య మాట్లాడుతూ, పూర్వ విద్యార్థులు ఒకరినొకరు కలుసుకోవడం, యోగక్షేమాలు తెలుసుకోవడం మంచిదని, పాఠశాల అభివృద్ధికి ఈ విద్యార్థులంతా కృషి చేయాలని కోరారు. గతంలో ఇక్కడ ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేసిన ఇమ్మడిశెట్టి అనిత మాట్లాడుతూ, గెట్ టుగెదర్ కార్యక్రమం ద్వారా పూర్వ విద్యార్థుల్లో ఐక్యత, అనుబంధం, స్నేహం, బాంధవ్యాలు ఏర్పడతాయని, వీటి ద్వారా సమాజానికి మంచి సందేశం వెళుతుందని అన్నారు. ఈ సందర్భంగా . పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని నిర్ణయిశీచుకు న్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థులు చిలుకూరి అశోక్, కే. శ్రీనివా సరావు, కే. అనిల్, జి .సురేష్, ఏ. అనిత, కే. భవాని, సిహెచ్ పద్మ, ఈ. రామాంజమ్మ, కే. సుభాషిని, ఎన్ .సునీత, తదితరులు పాల్గొన్నా రు. ఈ కార్యక్రమానికి కే .అనిల్ సంధానకర్తగా వ్యవహరించారు.

## అత్యాశకు పోయి సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకోవద్దు

**సూర్యప్రతినిధి, బాపట్ల**



అపరిచిత లింకులను క్లిక్ చేసి మోసపోవద్దని, సోషల్ మీడియా వేదికగా సాగుతున్న సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ జిల్లా ప్రజలను హెచ్చరించారు. ముఖ్యంగా వాట్సాప్, టెలిగ్రామ్ గ్రూపుల్లో ప్రచారమయ్యే అనుమానాస్పద లింకుల పట్ల ప్రజలను అప్రమత్తం చేస్తూ ప్రత్యేక ప్రకటన విడుదల చేశారు. గత కొద్ది రోజులుగా "నాకు రూ.5 వేలు వచ్చాయి, నేను మొదట నకిలీ అనుకున్నాను కానీ మీరు కూడా ప్రయత్నించి చూడండి. ఈ లింకును మరో పది మందికి ఫార్వర్డ్ చేయండి" అంటూ వాట్సప్ గ్రూపులలో మెసేజ్ లతో కూడిన లింకులు వస్తున్నాయని వాటిని నమ్మి క్లిక్ చేయవద్దని ఆయన కోరారు. ఇటువంటి లింకులు క్లిక్ చేయడం ద్వారా మీ వ్యక్తిగత సమాచారం సైబర్ నేరగాళ్ల చేతికి వెళ్లే ప్రమాదం ఉందని తెలిపారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో వచ్చే తెలియని లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయవద్దన్నారు. ఉచిత బహుమతులు లేదా నగదు వస్తుందనే ఆశతో మీ బ్యాంక్ వివరాలు, ఓటిపి లను ఎవరికీ చెప్పవద్దని సూచించారు. ఆన్‌లైన్ మోసాలకు గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సైబర్ నేరగాళ్లు రకరకాల మార్గాల్లో మోసాలకు పాల్పడుతున్నారని, ప్రజలు విజ్ఞతతో వ్యవహరించి తమ వ్యక్తిగత సంచారం, నగదును రక్షించుకోవాలని ఎస్పీ కోరారు.

## చీమకుర్తిలో కోడిపందేల హవా



చీమకుర్తి, మేజరన్యూస్: చీమకుర్తి పరిసర ప్రాంతాలలో కోడిపందాలు జోరుగా సాగుతున్నాయి. సంక్రాంతి పండుగ మూడో రోజు (కనుమ) రోజు లక్షల రూపాయలలో చేతులు మారినట్లు సమాచారం. చీమకుర్తి మండలం నుంచే కాక చుట్టుపక్కల ప్రాంతాల నుంచి కోడిపందేల ప్రియులు కార్లు, బైకులపై భారీగా తరలివచ్చారు. చీమకుర్తి మండల వ్యాప్తంగా కోడిపందాలు మంచికలపాడు నుండి ఎర్రగుడిపాడు గ్రామాల మధ్య రెండు భారీగా బరులు ఏర్పాటు చేసి కోడిపందేలు నిర్వహించారు. గాడిపర్తివారిపాలెంలో, పల్లమల్లి, బూసరపల్లి, నిప్పట్లపాడు, చంద్రపాడు, మర్రిపాలెం తదితర ప్రాంతాలలో కోడిపందాలు భారీగా నిర్వహించినట్లు సమాచారం. పోలీసుల ఆంక్షలు, హెచ్చరికలను ఏమాత్రం లెక్కచేయకుండా నిర్వాహకులు ఈ కోడిపందాలు నిర్వహిస్తున్నారు...కోడిపందేల విషయంపై చీమకుర్తి సిఐని వివరణ కోరగా టీవీ చూడండి అని సమాధానం ఇచ్చారు.




## ఐక్యతకు ప్రతీక సంక్రాంతి

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: సంక్రాంతి అంటే సంస్కృతి సాంప్రదాయాలకు ప్రజల ఐక్యతకు నిదర్శనమని దర్శి సీఐ వై రామారావు అన్నారు. ముండ్లమూరులో నా ఊరు నా ఇల్లు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. గత మూడు రోజుల నుంచి గ్రామంలో ముగ్గుల పోటీలు ఆటల పోటీలు ట్రాక్టర్ రివర్స్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రామారావ్ మాట్లాడుతూ ఇంటికి దీపం ఇల్లాలే అని తమ బిడ్డలను ఉన్నత విద్యావంతులుగా చేసి చేయాలని ఆయన కోరారు. ఎస్సైగా ఎంపికైన అనూష మాట్లాడుతూ ప్రజలందరూ ఒకచోట చేరి ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా ఆనందదాయకమన్నారు అదేవిధంగా సైబర్ నేరాలు పట్ల అవగాహన కలిగి ఉండాలని ఆమె కోరారు సినీ హీరో హర్ష మాట్లాడుతూ ప్రజలందరూ ఒక చోట చేరి ఐక్యతగా సంక్రాంతి సంబరాలు నిర్వహించుకోవడం స్ఫూర్తిదాయకం అన్నారు అనంతరం ఎస్. ఐ గా ఎంపికైన అనూషను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నా ఊరు నా ఇల్లు నిర్వాహకులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.



## దేవాలయ కళ్యాణ మండపానికి 18 లక్షలు విరాళం

పంగులూరు, మేజర్‌న్యూస్: మండలంలోని రేణింగవరం గ్రామంలోనీ మూలస్థానేశ్వర స్వామి దేవాలయ కళ్యాణమండపం నిర్మాణానికి గ్రామానికి చెందిన కుమ్మిత శివ కోటిరెడ్డి 18 లక్షలు భారీ విరాళము ప్రకటించారు. శుక్రవారం నాయకులు బో రెడ్డి ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో అద్దంకి గ్రూపు దేవాలయాల ఈవో పి సైలేంద్ర కుమార్ కు 18 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆధ్వర్యంలో కళ్యాణ మండపానికి 72 లక్షలు మంజూరు చేయగా, గ్రామస్తుల విరాళం 18 లక్షల రూపాయలను కుమ్మిత శివ కోటిరెడ్డి ఒక్కడే అందించడంతో గ్రామస్తులు అభినందన తెలుపుతున్నారు. మొత్తం 90 లక్షల రూపాయల వ్యయంతో కళ్యాణ మండపాన్ని సుందరంగా నిర్మించనున్నట్లు బో రెడ్డి ఓబుల్ రెడ్డి తెలిపారు. అబశ్రీశ్రీ దీనికి సహకరించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్ కి, కుమ్మిత శివ కోటిరెడ్డి , వారి కుటుంబ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.



## జగజ్జీవన్‌రావ్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో 'డాక్టర్ మద్దాళి'కి సత్కారం

చీమకుర్తి, మేజరన్యూస్: ఆంధ్ర, తెలంగాణ 2025 -2026 పురస్కారాల్లో 163 వ వివేకానంద జయంతి సందర్భంగా ఒకే వేదికపై రెండు పురస్కారాలు అందుకున్న డాక్టర్ మద్దాళి మాధవరావు ను శుక్రవారం చీమకుర్తి క్రిస్టియన్ పాలెంకు చెందిన జగజ్జీవన్ రావు యూత్ కమిటీ సభ్యులు డాక్టర్ మద్దాళి మాధవరావు ను ఘనంగా శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. డాక్టర్ మద్దాళి చేసిన సేవలకు గాను జాతీయ విశిష్ట సేవా కీర్తి చక్ర మరియు రిపబ్లిక్ స్ఫూర్తి సేవా పురస్కారాలతో పాటు రజిత పథకం వారికి రావడం ఎంతో గొప్పగా భావిస్తూ, ఆయన పేరుమీద క్యాలెండర్ను ఆవిష్కరించడం డాక్టర్. మద్దాళి ఘనతేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జేవైసీ (జగజ్జివన్రామ్ యూత్ కమిటీ) సభ్యులు ఆలూరి చిరంజీవి, ఆనంద్, ప్రేమ్ కుమార్, గిరి, ప్రభాస్, శివాజీ, లక్కీ, దేవ సహాయం, సంతోష్ బాబు, మరియదాసు తదితరులు పాల్గొన్నారు.